ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 21-04-2026 పేజీలు : 16



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం.

## కేసుల సత్వర పరిష్కారం కోసం

# న్యాయవాదులు కృషి చేయాలి

12 పేజీలో...

-రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి

-VIII అదనపు జిల్లా & సెషన్స్ కోర్టు మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల నూతన భవన సముదాయ ప్రారంభోత్సవం

విశిష్ట అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బాలాజీ మెడమల్లి, కడప ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. సి. యామిని, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరు



ప్రొద్దుటూరు,ఏప్రిల్ 20 : (విజన్ ఆంధ్ర) న్యాయస్థానాల్లో ఉన్న పరిమిత అవకాశాలను సద్వినియోగించుకుని. కేసులను సత్వరవే పరిష్కరించేందుకు కృషిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. సోమవారం ప్రొద్దుటూరులో నూతనంగా నిర్మించిన VIII అదనపు జిల్లా డ సెషన్స్ కోర్టు మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల నూతన భవన సముదాయాలను.గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.

## బీహార్ నుంచి దూలపల్లికి అక్రమ తుపాకీ రవాణా

# గుట్టు రట్టు!

- పేట్ బషీరాబాద్ పోలీసులు, ఎస్ఓటి శేరిలింగంపల్లి జోన్ బృందం
- మెరుపు దాడి.. అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్
- పిస్టల్, లైవ్ రౌండ్లు స్వాధీనం



15 పేజీలో...

## విజయానికి శ్రద్ధ, సబూరి మార్గదర్శకాలు

శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పి విప్

2 పేజీలో...

## గెలుపు గుర్రాల కోసం వేట.. పాత వారికే పట్టా? కొత్త వారికి ఛాన్సా?

- మండల రాజకీయాల్లో ముదిరిన చర్చ..

-ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై ఆశావాహుల కన్నే!

5 పేజీలో...

## అడుగుతే డబ్బులు ఇవ్వలేదని భార్య భర్తల పై దాడి

... భర్త మృతి, తీవ్ర గాయాలపాలైన భార్య

... దండేపల్లి లో దారుణం





దండేపల్లి20,ఏప్రియల్ ,(విజన్ఆంధ్ర):మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని ముత్యంపేట లో దారుణం చోటుచేకుంది.రూ. 200 అడిగితె ఇవ్వనందుకు భార్య భర్తల పై దాడి చేయడంతో భర్త మృతి చెందగా మృతుని భార్య తీవ్ర గాయాలతో ట్రీట్మెంట్ పొందుతుంది.మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ముత్యంపేట లో కిరాణా షాప్ నిర్వహిస్తున్న బిల్ల శంకరయ్య (65)ను ఆదివారం రాత్రి అదే గ్రామంలో సంచార

2 పేజీలో...

# అభయ ఆసుపత్రిలో అబార్షన్..!?

10 పేజీలో...

- రెండు రోజులుగా పిల్స్.. గర్భస్రావం కాకపోడంతో ఉద్రిక్తత
- విషయం బయటపడగానే మహిళను పంపించివేసిన యాజమాన్యం
- భార్య ప్రాణాలకు ఏమైనా ఐతే హాస్పిటల్ దే బాధ్యత : భర్త ఆందోళన
- పోలీసులకు ఫిర్యాదు.. చర్యలపై ఉత్కంఠ



బోడుప్పల్, ఏప్రిల్20(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ లోని అభయ ఆసుపత్రి మరోసారి వివాదంలో చిక్కుకుంది. శృతి (20) అనే గర్భిణి, భర్తతో గొడవ తర్వాత గర్భం తొలగించుకోవాలని నిర్ణయించుకుని ఆసుపత్రిలో చేరినట్టు సమాచారం. అక్కడ డాక్టర్లు రెండు రోజులుగా గర్భస్రావం కోసం మాత్రలు ఇచ్చినప్పటికీ,గర్భస్రావం కాకపోవడంతో

## బసవ జయంతిని వేడుకలు



దుద్యాల్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర ):దుద్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో బసవ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది 12వ శతాబ్దానికి చెందిన గొప్ప సామాజిక విప్లవకారుడు, తత్వవేత్త, అయిన బసవేశ్వరుడు తన వచనాల ద్వారా సమాజంలోని అసమానతలను ప్రశ్నించారు, ఆయన ముఖ్యంగా రెండు సూత్రాలను ప్రపంచానికి చాటిచెప్పారు,కాయకవే కైలాస చేసే పనే దైవం కష్టపడి పని చేయడమే మోక్షానికి మార్గం,
?దయావే ధర్మద మూలవయ్య దయ లేని ధర్మం ఉండదు దయయే అన్ని ధర్మాలకు మూలం అని నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషన్ నాయక్, ఆర్ ఐ నవీన్,జిపిఓ గోపాల్,శ్రీనివాస్, రమేష్,జూనియర్ అసిస్టెంట్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్,కుమారస్వామి మల్లేశం, సిద్దులు , బద్రు నాగరాజ్, లక్ష్మయ్య పాల్గొనడం జరిగింది

## గాజులపల్లిలో ఉపాధి కూలీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు



### - టెంట్ తో పాటు పనిముట్లు అందజేత

గాజులపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజ స్వామి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పని ప్రదేశంలో కూలీలు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు టెంటు ఏర్పాటు చేయడంతో పాటు గడ్డపారలు, పారలు, తట్టలు పంపిణీ చేశారు. ఎండాకాలంలో పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. తీవ్ర ఎండల కారణంగా కూలీలు అలసటకు గురికాక ఉండేందుకు ఈ ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అనంతరం గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంలో శుద్ధమైన తాగునీటిని అందుబాటులో ఉంచి గ్రామస్తులకు ఉపశమనం కల్పిస్తున్నారు. ఎండాకాలంలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ పంజ స్వామి తెలిపారు. గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా ఉపాధి కూలీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడుగుతే డబ్బులు ఇవ్వలేదని భార్య భర్తల పై దాడి

జాతి కి చెందిన తుర్పాటి కనకయ్య షాప్ కు వచ్చి రేషన్ కార్డు తాకట్టు పెట్టుకొని రూ. 200 అప్పు అడగడంతో తన వద్ద లేవని షాప్ నుంచి వెళ్ళమని చెప్పగ కోపం తో నిన్ను ఎలాగైనా చంపుతానని బూతులు తిడుతూ తాను నివాసం ఉండే డేరా కు వెళ్లి కొన్ని పాత బట్టలు, ఐరన్ రాడ్ తీసుకొచ్చి షాప్ ముందు బట్టలకు నిప్పు పెట్టి ఇంటిని కాల పెడుతానని తిట్టు చుండగా మృతుడు, మృతుని భార్య కళావతి లు అడ్డుకోవడంతో ఐరన్ రాడ్తో ఇద్దరిని విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాల పాలుకాగా గమనించిన చుట్టు పక్కల వారు చికిశ్చ కోసం కరీంనగర్ ఆసుపత్రి కి తరలించారు. కాగా సోమవారం ఉదయం చికిత్స పొందుతూ శంకరయ్య మృతి చెందినట్లు మృతుని కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తహసీనోద్దిన్ తెలిపారు.

## మర్పల్లిలో ఘనంగా జగజ్యోతి బసవేశ్వర 893 జయంతి ఉత్సవాలు

మర్పల్లి, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో సామాజిక విప్లవకారుడు, జగజ్యోతి బసవేశ్వరుని 893వ జయంతి వేడుకలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక బసవేశ్వర విగ్రహం వద్ద వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

వీరశైవ సంఘం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నేతృత్వంలో ఉదయాన్నే బసవన్న విగ్రహానికి పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాన్ని రంగురంగుల పుష్పాలతో మనోహరంగా అలంకరించారు. భక్తులందరూ బసవేశ్వరుని వచనాలను పఠిస్తూ, హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా "కాయకవే కైలాస" అంటూ బసవన్న చాటిన శ్రమజీవన సిద్ధాంతాన్ని పలువురు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కులరహిత సమాజం కోసం, స్త్రీ–పురుష సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్త బసవేశ్వరుడని కొనియాడారు. అనుభవ మంటపం ద్వారా ప్రజాస్వామ్య విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ఆయనదేనని అన్నారు. నేటి తరం యువత బసవన్న బోధనలను ఆదర్శంగా తీసుకుని, సమాజ హితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను



ఐకమత్యంతో నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి
తరలివచ్చిన భక్తుల కొరకు వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్ (లడ్డు పటేల్) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ , ఎస్సై అబ్దుల్ రావుఫ్, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, , సర్పంచ్ రామేశ్వర్, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, శేఖర్ యాదవ్, సుభాష్ యాదవ్,ఉపాధ్యక్షు మడుపతి సంగమేశ్వర్ , మన్నేపల్లి సిద్ధిరామయ్య, వినోద్ స్వామి, వీరశైవ సంఘం ప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయానికి శ్రద్ధ, సబూరి మార్గదర్శకాలు: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

### శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పి విప్

గాజులరామారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర); మనుషులు ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే సద్గురు సాయిబాబా బోధించిన నమ్మకం (శ్రద్ధ), ఓర్పు (సబూరి) అత్యంత ఆవశ్యకమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 125–గాజుల రామారం డివిజన్, మహాదేవ పురంలోని శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయ లిలి14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయి బోధనలు: సాయిబాబా చూపిన మార్గం ప్రపంచానికి శాంతిని, ధైర్యాన్ని ఇస్తుందని, శ్రద్ధా సబూరిలను అలవర్చుకున్న వారు జీవితంలో ఎన్నటికీ ఓడిపోరని వారు తెలిపారు. సమాజంలో భక్తి భావం పెంపొందినప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆలయ వార్షికోత్సవాలు భక్తులందరినీ ఏకతాటిపైకి తెస్తాయని కొనియాడారు. ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక భక్తులకు, ఆలయ కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రసాద్, రంగారావు, సింహాచలం, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, సాయిబాబా, సంగమేష్, శివా నాయక్ మరియు వివిధ డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో మహాత్మా బసవేశ్వరుని 889వ ఘనంగా జయంతి వేడుకలు

సిర్గాపూర్ విజన్ ఆంధ్రా ఏప్రిల్ 20 : సిర్గాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు మహాత్మా బసవేశ్వరుని 889వ జయంతి వేడుకలు ఘనంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ పాటిల్ మాట్లాడుతూ బసవేశ్వరుడు విశ్వమానవాళి కోసం చేసిన త్యాగాలను, ఆయన ప్రబోధించిన బసవ విధానాలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, సత్యం, నీతి మార్గాలను అందరూ అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పాటిల్ (బస్వదల్ అధ్యక్షులు), జగదీశ్వర్ పాటిల్ (ప్రధాన కార్యదర్శి), మాదపతి



శివకుమార్ (కోశాధికారి), హేమంత్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ , నాగారం శ్రీనివాస్ ఎంఈఓ , (బ్రహ్మయ్య )ఎంపీవో అరుణ్ రాజ్ , గూడూరి దత్తరాజ్, ఓం నాథ్ స్వామి, రచయ్య స్వామి, చెన్నయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత జనాభా గణనపై శిక్షణ

పరిగి, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర ) : జనాభా గణన–2027లో భాగంగా మొదటి విడత కుటుంబ గణన నిర్వహణకు సంబంధించి ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం రూరల్ ఛార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ వెంకటేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ నంబర్ 1 పాఠశాలలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జనాభా గణన యొక్క ప్రాముఖ్యత, గణన నిర్వహణ విధానం, గృహాల గుర్తింపు, కుటుంబాల నమోదు, మొబైల్ యాప్ వినియోగం, డేటా నమోదు విధానం, ప్రత్యేక పరిస్థితులలో నమోదు విధానాలు, గణనలో పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, సందేహాలకు పరిష్కార మార్గాలు, డిజిటల్ సెన్సేస్ యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా శిక్షణ ఇచ్చారు గణన ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు సమయపాలనతో నిర్వహించాల్సిన అవసరాన్ని ఫీల్డ్ ట్రైనర్లు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు,సూపర్‌వైజర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, కుటుంబ గణనను విజయవంతం చేయాలని పరిగి రూరల్ ఛార్జ్ ఆఫీసర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, అసిస్టెంట్ చార్జ్ ఆఫీసర్ విజయేందర్, ఫీల్డ్ ట్రైనర్లుగా రాజేష్ రాథోడ్. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, మండల స్థాయి అధికారులు, శిక్షకులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# హేమ్లే ప్రసంజీత్‌కు గౌరవ డాక్టరేట్

## - సామాజిక సేవలకు గుర్తింపు

బైంసా :ఏప్రిల్ 20:విజన్ ఆంధ్ర. దిబుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి, సమతా సైనిక్ దళ్ సైనిక్ హేమ్లే ప్రసంజీత్‌కు సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లభించింది. మహారాష్ట్రలోని పూణేలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ వర్క్" డిగ్రీ పట్టా ప్రదానం చేశారు.

ఇంటర్నేషనల్ లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పూణేలోని ఆలంది దేవాచి పరివార్ బ్యాంక్వెట్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. బౌద్ధ ధమ్మ ప్రచారం, విపశ్యన, బాలల విద్య ప్రోత్సాహం, చెడు వ్యసనాల నివారణ, లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన, సామాజిక మరియు విద్యారంగాల్లో ఆయన చేసిన విశేష సేవలకు గాను ఈ గౌరవం లభించింది.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ అన్ను కృష్ణ, రిటైర్డ్ కలెక్టర్ డా. సాంబ మోతీరామ్ సర్కుండే, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ డా. సుమిత్ సేన్, రిటైర్డ్ కోర్టు జడ్జి శివదాస్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా హేమ్లే ప్రసంజీత్‌ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రసంజీత్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన సేవలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని, సమాజ చైతన్యం కోసం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, ఏకపాత్రాభినయం, నాటికలు కూడా నిర్వహించారు.

## శ్రీ పశుపతినాథ్ ఆలయం లో భక్తుల పూజలు



ముధోల్: ఏప్రిల్ 20:విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో కోలిగల్లికి చెందిన వరగంటి గంగా ప్రసాద్- లక్ష్మీ దంపతులు శివ లింగానికి సోమవారం అభిషేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో మొక్కు లను చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శివలింగానికి బిల్వార్చన, పాలు, వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించి అభిషేక పుజాలను నిర్వహింపజేశారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు



ముధోల్:ఏప్రిల్ 20:విజన్ ఆంధ్ర ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే వనులు చేపడుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ మాట్లాడుతు ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు. ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# మనిషి జాతి అంతా ఒక్కటేనని చాటిన మహనీయుడు బసవేశ్వరుడు



గాజుల రామారం, ఏప్రిల్ 20: (విజన్ ఆంధ్ర); కులమతాలకు అతీతంగా 'మానవ జాతి అంతా ఒక్కటే' అనే గొప్ప తత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు బసవేశ్వరుడని అని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కొనియాడారు. సోమవారం 125-గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో శ్రీ బసవేశ్వర మైత్రి సేన, కర్ణ భక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బసవేశ్వర మహారాజ్ 893వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బసవేశ్వర మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలను తొలగించి, అందరూ సమానమేనన్న సమసమాజ స్థాపనకు బసవేశ్వరుడు చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**ఉత్సాహంగా సాగిన వేడుకలు:**

ఈ కార్యక్రమంలో కర్ణ భక్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బసవేశ్వరుని బోధనలను స్మరిస్తూ నిర్వహించిన ఈ వేడుక కాలనీలో భక్తి భావాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కర్ణభక్తుల సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ అధ్యక్షులు వాసా సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఉ కోశాధికారి తమ్మా రామచంద్ర మూర్తి, ముఖ్య కార్యదర్శి తాడి శెట్టి జయచంద్ర మోహన్, సహాయ కార్యదర్శులు సమతం భీమేశ్వరరావు, తాడిశెట్టి శ్రీనివాస్ (వాసు) పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, వీరయ్య చౌదరి, చిన్నా చౌదరి, సాయిబాబా, శివా నాయక్, పి.గోపాల్ యాదవ్ మరియు వివిధ డివిజన్ల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వివక్షలేని సమాజ స్థాపనే బసవేశ్వరుడికి అసలైన నివాళి

## - ఘనంగా 893వ బసవ జయంతి వేడుకలు: నివాళు లర్పించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర: సమాజంలో వివక్షతను రూపుమాపి, సమసమాజ స్థాపన కోసం పోరాడిన గొప్ప యోధుడు జగజ్యోతి బసవేశ్వరుడని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కొనియాడారు. శ్రీ బసవేశ్వర 893వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**-సూరారం చౌరస్తాలో భక్తిశ్రద్ధలతో నివాళి**

వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం (షాపూర్ నగర్ - జీడిమెట్ల) ఆధ్వర్యంలో సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ చౌరస్తాలో బసవేశ్వరుడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే ప్రజాస్వామ్య విలువలను, స్త్రీ-పురుష సమానత్వాన్ని చాటిచెప్పిన మహనీయుడు బసవన్న అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వీరబోజు బస్వరాజు, గజ్వేల్ భద్రప్ప, కుప్పునూరి వీరేశం, అవుటి రమేష్, బట్టొళ్ల గౌరీశంకర్, మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**సుభాష్ నగర్‌లో మైత్రి సేనా ఆధ్వర్యంలో వేడుకలు**

సుభాష్ నగర్ 40 ఫీట్ రోడ్డులో కర్ణబత్తుల సంక్షేమ సంఘం - శ్రీ బసవేశ్వర మైత్రి సేనా ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. "సమానత్వం, న్యాయం... ఇవే బసవేశ్వరుడు మనకు అందించిన ఆయుధాలు" అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బసవన్న బోధనలను పాటించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సూర్య చందర్ రావు, దానకోట మల్లికార్జున్ రావు, మల్లేశ్వర్ రావు, నేతలు పోలే శ్రీకాంత్, బలరాం రెడ్డి, ఇస్మాయిల్ తదితర ముఖ్య నేతలు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు మళ్ళీ కబ్జా ముప్పు: హైడ్రా కూల్చినా ఆగని అక్రమ నిర్మాణాలు!

**- కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'కి చేరిన గాజులరామారం భూదందావ్యవహారం**

**- చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌కు సీపీఐ వినతి**



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ భూములను కాపాడటంలో రెవెన్యూ యంత్రాంగం వైఫల్యం చెందుతోందని, కబ్జాదారులు బరితెగించి తిరిగి నిర్మాణాలకు పాల్పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 326, 307లలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజావాణి'లో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి సీపీఐ నాయకత్వం వినతిపత్రం అందజేసింది.

హైడ్రా కూల్చినా.. దందాలు ఆగవా?

ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ.. గాజులరామారంలోని సదరు భూమిని బస్సు టెర్మినల్, కేంద్రియ విద్యాలయం, పోలీస్ క్యాంప్ కోసం ప్రభుత్వం గతంలోనే కేటాయించిందని గుర్తు చేశారు. గత ఏడాది ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా (న్ణ=ూూా)లిలి అధికారులు స్వయంగా వచ్చి కూల్చివేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ సమయంలో కొంతకాలం కబ్జాలు ఆగిపోయినప్పటికీ, ప్రస్తుతం అధికారుల పర్యవేక్షణ లోపంతో మళ్లీ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపించారు.

"అధికారులు సెలవుల్లో ఉన్నప్పుడు లేదా బదిలీలు జరుగుతున్న సమయంలోనే కబ్జాదారులు అదను చూసి రెచ్చిపోతున్నారు. దీనివల్ల అటు ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లడంతో పాటు, మధ్యలో మోసపోయి ఇళ్లు కొనే పేద ప్రజలు భారీగా నష్టపోతున్నారు అని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు"

అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

ఈ అక్రమ కబ్జాల గురించి పత్రికలు కథనాలను ప్రచురిస్తున్నా, సీపీఐ నాయకత్వం ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. గతంలో జరిగినట్లే మళ్లీ హైడ్రా కూల్చివేతలు చేపడితే ప్రజలు రోడ్డున పడే ప్రమాదం ఉందని, ఆ పరిస్థితి రాకముందే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆ భూమి చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిల్ గౌడ్, మండల కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, రాములు, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఎం.ఎన్.రెడ్డి నగర్ వాసుల ఏళ్లనాటి కల సాకారం దిశగా అడుగులు..

## - కలెక్టర్‌కు విన్నవించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్:
## - సానుకూలంగా స్పందించిన జిల్లా యంత్రాంగం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీ నివాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. తమ ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ల నిలిపివేతతో ఏళ్ల తరబడి సతమతమవుతున్న బాధితుల పక్షాన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గళమెత్తారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కలిసి సమస్య తీవ్రతను వివరించారు.

**ప్రోహిబిటెడ్ జాబితాతో 150 కుటుంబాల ఆవేదన**

ఎం.ఎన్.రెడ్డి నగర్‌లో నివసిస్తున్న సుమారు 150 కుటుంబాల స్థలాలను సాంకేతిక కారణాల దృష్ట్యా ప్రభుత్వం ప్రోహిబిటెడ్ లిస్ట్' (నిషేధిత జాబితా) లో చేర్చింది. దీనివల్ల ఆస్తుల క్రయవిక్రయాలు జరగక, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన శ్రీశైలం గౌడ్ , మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించి ఆ కుటుంబాలకు ఊరటనివ్వాలని కోరారు.

**సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశం**

బాధితుల గోడును, మాజీ ఎమ్మెల్యే వినతిని సావధానంగా విన్న కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందించారు. ప్రోహిబిటెడ్ జాబితాలో చేరిన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిబంధనల మేరకు ఆయా స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించేందుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీ నివాసితులు**

తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కూన శ్రీశైలం గౌడ్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు:
అధ్యక్షులు: శ్రీకాంత్, సభ్యులు: శంకర్, రమేష్, రమణ, సుధాకర్ బాబు, బాలలింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సమయం వృధా చేస్తుంది



ఆందోల్ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో హడావిడి తప్ప ప్రజలకు ఓరుగ బెట్టిందేమీ లేదని మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సాయికుమార్ ఆరోపించారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో ముఖ్యమైన ఆరు గ్యారంటీలలో ఉచిత బస్సు, తప్ప మిగతా హామీలను ఇప్పటివరకు పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమం ప్రజల సమయాన్ని వృధా చేయడం తప్ప ప్రజల కోసం ఏమి చేసింది లేదని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రభుత్వం ప్రజలను మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతూ రెండున్నర సంవత్సరాలు గడిపేందని వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు.

# కనువిందు చేసే విధంగా ఉమ్మెత్త చెట్టు పుష్పం



ఆందోల్ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఎస్సి కాలనీలో ఉన్న కనువిందు చేసే విధంగా ఉమ్మెత్త చెట్టు పుష్పం కనిపిస్తుంది. దీనిని గ్రామంలో వెళ్లే మార్గంలో ఉండడంతో ప్రజలకు చూడదగినంతగా కనిపించడంతో ప్రతి ఒక్కరూ చెట్టుకు చూస్తూనే ముందుకు సాగిపోతున్నారు. పుష్పాలు ఎక్కువగా అతి పెద్ద చెట్టుకు ఒకే చోట కనిపించడంతో ప్రజలకు ఆనందోస్తాల్లో కలిగించే లాగా ఉన్నాయి.

# కుల రహిత సమాజ స్థాపనే బసవేశ్వరుని ఆశయం

## ఘనంగా బసవన్న జయంతి వేడుకలు: నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర):12వ శతాబ్దంలోనే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకు బాటలు వేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడు అని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కొనియాడారు. సోమవారం బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ.. బసవేశ్వరుడు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని, మానవత్వాన్ని చాటిన విశ్వగురువు అని పేర్కొన్నారు. సామాజిక విప్లవం: 12వ శతాబ్దంలోనే వర్ణ విభేదాలను, అంటరానితనాన్ని నిరసించిన గొప్ప తత్వవేత్త ఆయన అన్నారు. కాయకమే కైలాసం: శ్రమ గొప్పతనాన్ని చాటిచెబుతూ 'కాయకమే కైలాసం' అనే సిద్ధాంతాన్ని లోకానికి అందించిన మహనీయుడని కొనియాడారు.
ఆయన చూపిన మార్గంలో పయనించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని జగన్ స్పష్టం చేశారు.

**-ఉత్సాహంగా జయంతి ఉత్సవాలు:**

ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బసవన్న సూక్తులతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ లింగాయత్ అధ్యక్షులు మల్లికార్జున్, ప్రముఖ నాయకులు శంకర్, రామ్ శెట్టి, బసవరాజు, జగదీశ్వర్, బసవరాజు నాగప్ప, రాచన్న, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ స్కూల్ విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శన – అవగాహన



వెంకటాపురం (నూగూరు )ఏప్రిల్ 20 విజన్( ఆంధ్ర ) వెంకటాపురం: విజన్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక అవగాహన కల్పించే భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులను సాదరంగా ఆహ్వానించి, పోలీస్ వ్యవస్థలోని వివిధ విభాగాలు, వారి విధులు, బాధ్యతలు గురించి సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ విభాగం నుంచి ప్రారంభించి, ఇతర విభాగాల పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపిస్తూ, కేసుల నమోదు, విచారణ ప్రక్రియలు, ప్రజల భద్రతకు తీసుకునే చర్యలు వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. పోలీస్ శాఖలో ఉన్న వివిధ హోదాలు, నియామక విధానం, వారి బాధ్యతల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి రావు రోడ్ సేఫ్టీ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, చట్టాల పట్ల గౌరవం వంటి ముఖ్యమైన విషయాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, లక్ష్య సాధనపై ప్రేరణాత్మక సందేశాలను అందించారు.
చివరిగా విద్యార్థులతో ఎస్ఐ పరస్పర చర్చ నిర్వహించి, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పోలీస్ శాఖ విధులు, కేసుల విచారణ, చట్ట అవగాహన, ప్రజల భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీస్ వ్యవస్థపై సమగ్ర అవగాహన పొందడమే కాకుండా, సమాజానికి బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి అవసరమైన విలువలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజన్ స్కూల్ వ్యవస్థాపకులు బహుబలేంద్రుని వెంకట రామారావు,వారి బృందం విజయవంతంగా నిర్వహించారు.

# వర్ని లో ఘనంగా 76 వ చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.

బాన్సువాడ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ నియోజకవర్గం లోని వర్ని మండల కేంద్రంలో సోమవారం ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనం గా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు నాయుడు 76 వ జన్మ దినత్సవం సందర్భంగ బాన్సువాడ నియోజక వర్గం వర్ని మండల కేంద్రంలో టి డి పి నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగ జన్మదిన వేడుకల నిర్వహించారు. ఈ సందర్భంగా టి డి పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బి విట్టల్ మాట్లాడుతూ, గతంలో చంద్ర బాబు ఉమ్మడి ఆంద్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి ప్రజల వద్దకు పాలన మహిళలకు ద్వాక్రా గ్రూప్‌లు ఎర్పట్లు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటు పాడ్డారు. పెద ప్రజల కోసం అనేక సం క్షేమ కార్య క్రమలు చేశారు. ఈ కార్య క్రమం లో టి డి పి నాయకులు బి. విట్టల్, వై, సత్యనారాయణ, బి వినోద్ చౌదరి, భీష్మ, అనాల సంజీవ్, పి సత్యనారాయణ, వెంకట రామ చౌదరి, తుమ్మల రామక్రిష్ణా, గంగాధర్, శివ తదితరులు పాల్గొన్నరు.



## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

బోధన్, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలోని గాంధీ నగర్ ప్రాజెక్ట్ లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిహెచ్ఈడబ్ల్యూ జిల్లా సమన్వయకర్త స్వప్న మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం కఠినమైన శిక్షలు(రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా) ఉన్నాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరిస్తూ పిల్లల చదువు కుంటుపడుతుందని అదేవిధంగా ఆడపిల్లలు అనారోగ్య సమస్యలకు గురి అవుతారని పేర్కొన్నారు. ఈ అవగాహనతో సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాకాసిపేట్ సెక్టర్ సూపర్వైజర్ రాధిక బాల్య వివాహాల నిర్మూలనలో మహిళా శిశు సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. అదేవిధంగా పోషణ పక్వాడ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ సంసిద్ధత, గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ గురించి సవివరంగా తల్లులకు, పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

### - వార్డు సభ్యురాలు నారమల్ల రాజేశ్వరి ఔదర్యం



మల్హార్, ఏప్రిల్ 20 : మల్హార్ రావు మండల పరిధిలోని తాడిచెర్ల గ్రామంలో ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కలిగించేందుకు 14వ వార్డు సభ్యురాలు నారమల్ల రాజేశ్వరి పోచయ్య సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశానికి స్వయంగా వెళ్లిన ఆమె, కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో కూలీల సౌకర్యార్థం నీడ, తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి మజ్జిగ పంపిణీ చేసిన వార్డు సభ్యురాలికి ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, కూలీలు పాల్గొన్నారు.

## శివాలయంలో వెల్లివిరిసిన అన్నదాతల దాతృత్వం

### - ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం నిర్వహించిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్‌పహాడ్ గ్రామ వాస్తవ్యులు తూడి వెంకట రంగారెడ్డి, శివరాత్రి లక్ష్మీ శేఖర్ గారలు దాతలుగా వ్యవహరించి తమ ఉదారతను చాటుకున్నారు.విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ దాతలు వెంకట రంగారెడ్డి, లక్ష్మీ శేఖర్ గారలు అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ చేశారు. వేలాది మంది భక్తులకు అన్నదాన సేవలు అందించిన దాతల సేవా గుణాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఈ మహోత్సవం, శాస్త్రోక్తంగా జరిగిన కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన, శాంతి కళ్యాణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.





# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే

యాదాద్రి ఏప్రిల్ 20 వలిగొండ (విజన్ ఆంధ్ర) వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పహిల్వాన్ పురం మాందాపురం, నాతాళ్లగూడెం అక్కంపల్లి .లింగరాజుపల్లి, అరూరు వలిగొండ గ్రామాలలో ఐకెపి.పిఏసిఎస్.ఎఫ్ పీఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల స్థానిక రైతులు తమ తమ వడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుందన్నారు మధ్యవర్తులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు అనంతరం మార్కెట్ యార్డులో చైర్మన్ కార్యాలయం గోదామును ప్రారంభించారు మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి.షాది ముబారక్.సీఎం రిలీఫ్ ఫండ్.76 చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా భీమా నాయక్. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి జిల్లా అధికారులు రమణారెడ్డి.నాగిరెడ్డి.డీటీ



బాలమణి తహసిల్దార్ దశరథ. ఎంపీడీవో జలంధర్ రెడ్డి. ఏపీఓ పరశు రాం. అగ్రికల్చర్ అధికారి అంజనీదేవి. ఏపీఎం అంజయ్య. సర్పంచులు బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి దేశబోయిన బాలస్వామి యాదవ్. దంతూరి అండాలు అంజయ్య గౌడ్.మోటీ జంగమ్మలింగస్వామి. బొడిగే లింగస్వామి గౌడ్.వినోద నవనీత సంతోషి కావ్య. బాలమణి. బాల నరసింహ హేమలత పరమేష్. గుడిసి రాజేశ్వరి నరసింహ. బుంగపట్ల నీరజ లక్ష్మమ్మ నవనీత శ్రీను. వట్టిపల్లి శ్యామల వనగంటి రజిత బోయ శారద నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అస్థిత్వాన్ని అవహేళన చేస్తే సహించేది లేదు

### - టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్

మల్హార్,ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర : బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని, అవి తెలంగాణ సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ .. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంపై అవగాహన లేకుండా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడటం అంటే ఈ గడ్డ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు."తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఏర్పాటునే తప్పుబట్టడం బీజేపీ ద్వంద్వ నీతికి నిదర్శనం. ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ ఉద్యమకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు'' అని ప్రభాకర్ హెచ్చరించారు. తక్షణమే తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, బూడిద సతీష్, అవిర్నేని పురుషోత్తం రావు, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోట నవీన్, తోకల గట్టయ్య, ఆకుల సదానందంతో పాటు పలువురు మహిళా ఉద్యమ నాయకురాళ్లు పాల్గొన్నారు.



# గెలుపు గుర్రాల కోసం వేట.. పాత వారికే పట్టా? కొత్త వారికి ఛాన్సా?

### - మండల రాజకీయాల్లో ముదిరిన చర్చ..

### -ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై ఆశావాహుల కన్నే!

పెన్ పహాడ్, ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర ) గ్రామాల్లో మళ్ళీ రాజకీయ దుమారం మొదలైంది. పొద్దున లేచింది మొదలు రచ్చబండల దగ్గర, టీ కొట్టుల వద్ద చర్చ అంతా రాబోయే ఎన్నికల చుట్టూనే తిరుగుతోంది. ప్రధాన పార్టీల నాయకులు గెలుపు గుర్రాల వేటలో పడగా, అభ్యర్థుల ఎంపికపై మండల వ్యాప్తంగా ఆసక్తికరమైన సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా మొన్నటి స్థానిక ఎన్నికల ఫలితాలు ఈసారి టికెట్ల కేటాయింపులో కీలక పాత్ర పోషించనున్నాయి.

**గత ఓటమే.. ఈసారి పెట్టుబడి!**

మొన్నటి సర్పంచ్ ఎన్నికల తీర్పు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది. గతంలో ఓడిపోయి కూడా కుంగిపోకుండా, ప్రజల మధ్యే ఉంటూ పట్టు సాధించిన అభ్యర్థులకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. “ఒక్కసారి ఓడితేనే కదా గెలుపు విలువ తెలిసేది” అన్న సామెతను నిజం చేస్తూ, ఓడిన వారే ఎక్కువ చోట్ల జైకేతనం ఎగురవేశారు. ఇదే ‘సెంటిమెంట్’ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతుందని, గతంలో ఓడిపోయిన వారికి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పార్టీల అంతర్గత సర్వేలు చెబుతున్నాయి.

**టికెట్ ఆశించి భంగపడ్డ వారి ‘పంతం’**

మరోవైపు, గత ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు వల్ల లేదా పార్టీ సర్దుబాట్ల వల్ల టికెట్ రాక నిరాశ చెందిన ‘ఆశావాహులు’ ఈసారి ఎలాగైనా బరిలో దిగాలని పట్టుదలతో ఉన్నారు. “గతంలో పార్టీ కోసం త్యాగం చేశాం.. ఈసారి మాకు అవకాశం ఇవ్వకపోతే రాజకీయ భవిష్యత్తు ఏంటి?” అంటూ అధిష్టానం ముందు తమ వాదన వినిపిస్తున్నారు. వీరికి టికెట్ దక్కకపోతే అది పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని కేడర్ లో చర్చ నడుస్తోంది.

**కొత్త ముఖాల కోసం అన్వేషణ.. ట్విస్ట్ తప్పదా?**

అయితే, రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. పాత నాయకుల మధ్య వర్గపోరు ఎక్కువగా ఉన్న చోట, పార్టీలు ‘సేఫ్ గేమ్’ ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. యువతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న కొత్త ముఖాలను తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. పాత వారి అనుభవం వర్సెస్ కొత్త వారి ఉత్సాహం.. ఈ రెండింటి మధ్య పార్టీలు ఎవరి వైపు మొగ్గు చూపుతాయన్నది ఇప్పుడు పెద్ద సస్పెన్స్.

**నిర్ణయం ఎవరిది? గెలుపు ఎవరిది?**

గ్రామాల్లో జరుగుతున్న రచ్చబండ ముచ్చట్ల ప్రకారం.. జనం ఇప్పుడు కేవలం పార్టీ జెండాను మాత్రమే కాకుండా, అభ్యర్థి గుణగణాలను, గతంలో వారు చేసిన సేవలను కూడా బేరీజు వేస్తున్నారు. ఓడిపోయిన వారికి మళ్ళీ అవకాశం ఇచ్చి ‘సానుభూతి’ పవనాలను వాడుకుంటారా? లేక కొత్త వారితో ‘ప్రయోగం’ చేస్తారా? అనేది తేలాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే! మొత్తానికి మండల రాజకీయాల్లో ‘గెలుపు గుర్రాల’ వేట ఇప్పుడు కాక రేపుతోంది.

# షాబాద్ చౌరస్తాలో ప్రమాదాలకు దారి తీస్తున్న డివైడర్ బాక్స్

చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల–షాద్‌నగర్ రహదారిపై షాబాద్ చౌరస్తాలో డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన బాక్స్ వాహన దారులకు ప్రమాదకరంగా మారింది. చౌరస్తా మధ్యలోనే ఈ నిర్మాణం ఉండడంతో నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించడంలేదు. ప్రత్యేకంగా హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు గుర్తించలేని పరిస్థితి ఉంది. దీంతో యూ–టర్న్ తీసుకునే డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. చౌరస్తా మధ్యలో ఉన్న ఈ బాక్స్ పూర్తిగా వీక్షణాన్ని అడ్డుకుంటుందని వాహనదారులు అంటున్నారు. ప్రస్తుతం ఈ బాక్స్ వినియోగంలో లేకపోయినా అక్కడే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే పలుసార్లు ప్రమాదాలు తృటిలో తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ బాక్స్‌ను అక్కడి నుంచి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తూ అవసరమైతే మరొక సురక్షిత ప్రదేశంలో ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. పోలీసులు, ట్రాఫిక్ మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని, ప్రమాదాలు జరగక ముందే చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి 5116 రూపాయ ల విరాళం

జన్నారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : హనుమాన్ ఆలయ నిర్మాణానికి శ్రీరాముల గంగాధర్ 5116 రూపాయల విరాళాన్ని అందించారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధికి చెందిన సుందరయ్యనగర్ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి సోమ వారంరోజున అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ 5116 రూపాయ లను విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలు వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ స భ్యులు దేవిదాస్, కామెర కవిత, సవాయి రామ్, జయ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల పరిరక్షణే లక్ష్యం – చేవెళ్లలో మే డే గోడపత్రిక ఆవిష్కరణ

**- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలి: కే రామస్వామి**

**- కార్మిక చట్టాల పునరుద్ధరణతోనే న్యాయం సాధ్యం: వడ్ల సత్యనారాయణ**



చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని 141వ మే డే వేడుకలకు సంబంధించి గోడపత్రికను చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని లేబర్ అడ్డా వద్ద సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా, రాష్ట్ర సమితి సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే. రామస్వామి, వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ... చికాగో కార్మికుల అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను హరించేవిగా ఉన్నాయని, వీటి రద్దు కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. కార్మికులకు అనుకూలమైన పాత చట్టాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ, బోనస్ వంటి సంక్షేమ ప్రయోజనాలపై ఉన్న పరిమితులను తొలగించాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ప్రతి కార్మికుడికి స్థిర ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా, వృద్ధాప్య పెన్షన్ వంటి సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మే డే సందర్భంగా కార్మికులు, రైతులు, కర్షకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. సత్తిరెడ్డి, వడ్ల మంజుల, శ్రీను, రామచందర్, కార్మికులు పాల్గొన్నారు.

# బసవేశ్వర బోధనలు నేటి తరానికి ఆదర్శం: ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): బసవేశ్వర ఆశయాలు ప్రతి ఒక్కరికి దిశానిర్దేశం చేస్తాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు.సోమవారం బసవేశ్వర జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బసవేశ్వర స్వామి విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాలలు అర్పించి పూజలు నిర్వహించారు.సివీరశైవ లింగాయత్ సంఘం మండల అధ్యక్షుడు కర్నే శివప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బసవేశ్వర బోధనలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, సేవా భావం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. బసవేశ్వర మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొంటుందని తెలిపారు. బసవేశ్వరుడు చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజఆగిరెడ్డి, మంగలికళ్యాణి యాదగిరి, తాళ్లపల్లి నర్సింలు, మూడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, నాయకులు పెంటయ్య గౌడ్, బేగరి రాములు, గోనే ప్రతాప్ రెడ్డి, డివిఆర్, ఆగిరెడ్డి, మంగలి యాదగిరి, రవీందర్ రెడ్డి, పడాల ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, అజీజ్ (లియాఖత్), ఖదీర్ హుస్సేన్, ప్రభు లింగం తదితర నాయకులు లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి, కలెక్టర్ ఆదేశాలు బుట్ట దాఖలు ?

## బాల్కొండ లో డబల్ బెడ్ రూమ్ లో బాగోతాలు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) ఏప్రిల్ 20:– నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వ భూ కబ్జాలకు పెట్టింది పేరు,తాము డబల్ బెడ్ రూములకు అన్ని విధాలుగా అర్హతలు ఉన్న మా పేర్లను స్థానిక మండల అభివృద్ధి అధికారి మరియు పూర్వపు గ్రామ కార్యదర్శి కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోలేదని రెండో విడుతా డబల్ బెడ్ రూము జాభితా 1 నుండి 626 పేర్లలో మా పేర్లు లేకుండా చేసారని తలారి ప్రణతి,పావని సుధా, శిరీష ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయంలో మేము మొదటి విడుతా ప్రజా పాలనలో తేదీ 02-01-2024 దర ఖాస్తూ సంఖ్య. బి. ఎల్. కే /సి -18/0063, /బి. ఎల్. కే /సి – 21/010 ద బి. ఎల్. కే /సి -18 /0064, ఇందిరమ్మా ఇల్లు (డబల్ బెడ్ రూము )కోసం మళ్లి తేదీ 23-01-2025 గ్రామ సభలో 2వ సారి దరఖాస్తూ చేయగా గ్రామ సభలో రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లో క్రమ సంఖ్య (05)ద (06) నమోదు చేయగ ఆ రిజిస్టర్ కనపడటం లేదని అధికారులు అంటున్నారని వారూ ఆవేదన వ్యక్తం చేసారు. తాము ఉమ్మడి కుటుంబాలో వేరే కాపురం ఉంటున్నామని మాకు వ్యవసాయ భూములు స్థిరా స్థులు, వారసత్వపు ఆస్తులు కూడా లేవని వారూ వివరించారు.

**ముఖ్య మంత్రి ఆదేశాలు బే ఖాతర్ ?**

మాకు డబల్ బెడ్ రూము కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి భవనంలో తేదీ 09-01-2024,ద 06-02-2024,మరియు 09-01-2024,రోజున దర ఖాస్తు చేయగా 01112024111239,జి. యన్ ఐ. యన్. జడ్, బి.1203 ద 16072400273 మాకు రిఫరెన్స్ వచ్చిన గ్రామ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి ద్వారా డబల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు సంఖ్య 209205 / 6776623 మంజూరి ఉందని సమాచారం ఇచ్చారని ప్రస్తుతం డబల్ బెదురూమ్ ఎంపిక 2 వ 1 నుండి 626 వరకు పేర్ల ఉన్న జాభితాలో మండల అధికారులు మా పేర్లు లేకుండా చేసారని తలారి ప్రణతి,పావని సుధా, శిరీష ఆవేదన వ్యక్తం చేసారు. ఇది ఇలా ఉండగా బాల్కొండలో ఇల్లు లేని నిరుపే దలు ఉమ్మడి కుటుంబం లో ఉన్నారని వీరికి రెండవ విడుతా డబల్ బెడ్ రూములు కేటాయించాలని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామ జిక సాంస్కృతిక అధ్యక్షులు నర్సింగ్ రావు నిజామా బాదు జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రజావాణి లో తేదీ 25-11-2024 ద 07-04- 2025 మరియు తేదీ 10-07- 2025 లో మానవ హక్కుల కౌన్సిల్ ద్వారా ఫిర్యాదు చేసిన ఏ చెర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. బాల్కొండ లో 7215 కుటుంబాలు ఉండగా ఇంత పెద్ద అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి కేవలం 100 ఇల్లు డబల్ బెడ్ రూములకు రూ 629 లక్షలకు పైగా ఖర్చు చేసారు.

**అమ్మయ్యయ్యా లకేనా డబల్ బెడ్ రూములు ?**

బాల్కొండలో మొదటి విడత డబుల్ బెడ్ రూములు అమ్మయ్యయ్యా "డబ్బుల్ " సమర్పించుకున్న వారికె మొదటి విడుతా "డబుల్ బెడ్ రూములు" కేటా యించారని స్థానిక ప్రజలు ఆరోపణల గురించి వివిధ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి."లక్కీ డ్రా పేరుతో పూర్వపు ఇన్చార్జి తహసిల్దార్ వినోద్ కుమార్ ప్రజల ముందు" లక్కీ డ్రా డబ్బా" చూపించి లోపాయి కారి ఒప్పందంతో మరో డబ్బాలో ఉంచుకున్న లబ్దిదారుల పేర్ల డబ్బాను ప్రజల ముందు పెట్టి లబ్దిదారుల ఎంపిక అని ఆ డబ్బాలో ఉన్న పేర్లను పిలవడంతో " కొందరు ప్రజలు ఇది అన్యాయం అని వేదిక వద్దకు దూసుక పోవడంతో అక్కడే ఉన్న పూర్వ అధికార పార్టీ మార్షల్స్ ప్రజల్ని అడ్డు కోవడం ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.పైగా మొదటి విడుతా డబల్ బెడ్ రూము లబ్ది దారుల్లో బాల్కొండ నుండి పెళ్లి అయిన ఆడ పడుచులు వేరే జిల్లాకు పెళ్ళిపోయిన వారికి, ప్రభుత్వం ఉద్యోగు లకు, వ్యవ సాయ భూములు ఉన్నవారికి, ఆర్థికంగా బాగున్న వారికి డబుల్ బెడ్ రూములు ఎలా కేటా యించార ని, మొదటి విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక చేస్తున్నట్లు ప్రజలకు సమాచారం లేదని, గ్రామంలోని వివిధ కులాల అధ్యక్షులు కార్యదర్శులు ఆరోపిస్తున్నారు.

**సశీదట్లో సడే మియా ?**

బాల్కొండ లో రెండో విడుత డబల్ బెడ్ రూములు ఇప్పిస్తా మని కొందరు బ్రోకర్లు ఒక్కొక్కరి వద్ద నుండి 50 నుండి 75 వేలకు పైగా వసూళ్ళు చేస్తున్నారని వివిధ కులాల పెద్దలు అపిస్తున్నారు.

ఇలా చేస్తే ఏ సమస్య రాదు

బాల్కొండ లో రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక బాల్కొండలోని అన్ని కులాల పెద్ద మనుషు లతో లబ్దిదారుల ఎంపిక



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

పెన్ పహాడ్, ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర ): "రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి, దళారులను నమ్మి మోసపోవద్దు" అని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని చీదేళ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో మేఘ్యా తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ ఇన్చార్జ్ ఆనంద్, గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్, సీఈఓ సోమ్లా నాయక్ .గ్రామపంచాయతీ కార్యదర్శి సంజయ్, సిబ్బంది లక్ష్మణ్, రవీందర్, సైదులు, సర్పంచులు ఒగ్గు రవి, ఇటికాల శ్రీను, కొండేటి పవన్, దొంగరి లింగస్వామి, సుంకరి సుజాత, గాయం సురేందర్ రెడ్డి, గాయం కరుణాకర్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా మండలి భవన నిర్మాణానికి భూమి పూజ...

బోధన్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): బోధన్ మండలంలోని బండారుపల్లి గ్రామంలో నూతన మహిళా మండలి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాడి సాయిలు, ఉప సర్పంచ్ సుభాష్, ఏఈ లిఖిత, నాయకులు పోతరెడ్డి, గిరారెడ్డి, గణపతి రెడ్డి, సుందర్ రాజ్, లక్ష్మయ్య, సెక్రటరీ గంగామణి, పండిత్ రావు, గణేష్, దత్తు నీలకంఠ రావు, విట్టల్, గంగామణి, సావిత్రి, గోదావరి దిగంబర్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల లో మల్కాపూర్,ముక్తా లక్ష్మపూర్, గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఇల్లు లేని ప్రతి నిరు పేదకు దశలవారీగా పక్కా ఇళ్లను మంజూరు చేస్తాం. నేడు సొంత ఇంటిలోకి అడుగుపెడుతున్న మహిళా లబ్ధిదారులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బూరుగుపల్లి గ్రామంలో నూతనంగా పెట్రోల్ బంక్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక మండల సర్పంచ్లు,అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## -చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు

కారేపల్లి,ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని బజ్యాతండా ప్రధాన రహదారిపై ఈ వేసవిలో ప్రజల దాహార్తిని చేర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఈ మంచినీటి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బజ్జ తండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు కోరారు.సోమవారం మండల పరిధిలోని బజ్యాతండా ప్రధాన రహదారి(ఎక్స్ రోడ్డు టు కారేపల్లి)స్టేజి వద్ద నూతనంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ హనుమంతరావు,ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ తోకలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నానన్నారు.పంచాయతీ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.వైరా



శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సూచనతో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ధారావత్ జ్యోతి గ్రామ పెద్దలు అజ్మీర హేమ్లు నాయక్,అజ్మీర శంకర్,రవి,సామ్య,బానోత్ హత్తీరాం,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లిలో ఉపాధి కూలీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

## - టెంట్ తో పాటు పనిముట్లు అందజేత

దౌల్తాబాద్,ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజ స్వామి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పని ప్రదేశంలో కూలీలు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడకుండా ఉ ండేందుకు టెంటు ఏర్పాటు చేయడంతో పాటు గడ్డపారలు, పారలు, తట్టలు పంపిణీ చేశారు. ఎండాకాలంలో పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. తీవ్ర ఎండల కారణంగా కూలీలు అలసటకు గురికాకుండా ఉండేందుకు ఈ ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

అనంతరం గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంలో శుద్ధమైన తాగునీటిని అందుబాటులో ఉంచి గ్రామస్తులకు ఉపశమనం కల్పిస్తున్నారు. ఎండాకాలంలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనకుండా ముందస్తు



జాగ్రత్త చర్యలుగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ పంజ స్వామి తెలిపారు. గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా ఉపాధి కూలీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు...

బోధన్, ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో గల వృద్ధుల అనాధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ అధ్యక్షుడు ఎం. బాలగంగాధర్ రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని అనాథ వృద్ధులతో కలిసి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆదర్శ ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ



సమన్వయం చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పావులూరి వెంకటేశ్వరరావు, విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు సచిన్ పటేల్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రావెళ్ళ శ్రీనివాస్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు తన్నీరు సుబ్బారావు, పట్టణ కోశాధికారి పావులూరి సుబ్బారావు, పట్టణ కార్యదర్శి వడ్లమూరి వెంకటేశ్వరరావు, అనాధాశ్రమం సూపర్వైజర్ శారద, వృద్ధులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

దౌల్తాబాద్,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో పెరుగుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధా రమేష్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు, స్థానిక ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా ఎండ వేడిలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలగనుంది. వేసవి కాలంలో తాగునీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



జన్నారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్క రించుకుని సోమవారం రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రారంభించిన జన్నా రం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రి వద్ద టిడిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ అడహాక్ కమి టీ సభ్యులు పులిశెట్టి శ్రీనివాస్, మండల కార్యదర్శి
గొల్లపల్లి ప్రసాద్, ఉపాధ్యాక్షులు గంధం పద్మారావు,
యువ నాయకులు కటకం కొటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ మహేశ్వర్ ముదిరాజ్‌కు సన్మానం

### -కాంగ్రెస్ కార్యాలయంలో భోస్లే నారాయణ రావు పటేల్‌తో మర్యాదపూర్వక భేటీ



బైంసా :ఏప్రిల్ 20 :విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా :బైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు భోస్లే నారాయణ రావు పటేల్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ముధోల్ మండల ఇంచార్జిగా ఎన్నికైన ఉమ మహేశ్వర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఉమ మహేశ్వర్ ముదిరాజ్‌ను నారాయణ రావు పటేల్ శాలువా కప్పి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ముధోల్ మండల అధ్యక్షుడు రావుల గంగా రెడ్డి, డీసీసీ కార్యదర్శి బంక బాబు, పురంశెట్టి, లోకేశ్వరం మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మాజీ నాయకుడు తానూర్ చంద్రకాంత్, డీసీసీ ఉపాధ్యక్షుడు మామ్మయి రమేశ్, నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ జాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళలకు అవమానం

### -భోజనం వడ్డించే క్రమంలో అవమానం

### -పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### -రాజీ పడాలని ఏపీఎం ఒత్తిడి

వాజేడు,ఏప్రిల్20(విజన్ ఆంధ్ర): మండల సమైక్య మీటింగ్ లో దళిత మహిళలను అవమానపరిచిన సంఘటన ములుగు జిల్లా, వాజేడు మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే..మండల సమైక్య మీటింగ్ జరిగిన అనంతరం వివోఏలు,గ్రామ సమైక్య సభ్యులు, మండల సమైక్య సభ్యులు భోజనం చేస్తారు. భోజనం వడ్డించే క్రమంలో మండల సమైక్య కార్యదర్శి తిప్పనపల్లి ఉత్తరమ్మ భోజనం వడ్డించగా నువ్వు ఒక దళితురాలవు మాదిగ కుటుంబానికి చెందిన వ్యక్తివి నువ్వు భోజనం వడ్డిస్తే మేం తినము అంటూ వివోఏ అవమానించినట్లు సమాచారం. వివోఏ తో అకౌంటెంట్ అనిపించినట్లు దళిత మహిళలు ఆరోపిస్తున్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు ఇటీవల రాజీనామా చేయడం ఆమె తర్వాత ఉన్న కార్యదర్శి నీ వివోఏ అవమానపరచడం ఎంతవరకు సబబు అని మహిళలు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్న ఏపీఎం వివోఏల వైపు మాట్లాడుతూ వత్తాసు పలకడం పట్ల డ్రోక్రా సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పాలకవర్గాన్ని గౌరవించాల్సిన వివోఏలు ఎలా అవమానపరుస్తారని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మండల సమైక్య కార్యదర్శి ఉత్తరమ్మకు జరిగిన అవమానంపై డ్వాక్రా సంఘాల మహిళలు మండల సమైక్య సభ్యురాలు కలిసి వాజేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై రాజీ పడాలని ఏపీఎం సతీష్ ఒత్తిడి చేయడం గమనార్హం. దళిత మహిళలను అవమానించడం పట్ల దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. దళిత మహిళలను అవమానించడానికి కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## పంట రోడ్డు కు ఇరువైపులా దృశ్యమానత పెంచడానికి చర్యలు చేపట్టిన సర్పంచ్ నిర్మల

కల్లూరు, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర ) పట్టణ పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ లో గల ఊరచెరువు కట్టకు వెళ్లే పంట రోడ్డు కీ మలుపుల వద్ద,రోడ్డుకు ఇరువైపులా గుబురుగా పెరిగిన చెట్లు, కొమ్మలు, ముళ్లకంపలతో ప్రమాదాలు జరుగకుండా నిరోధించేందుకు సోమవారం పేరువంచ గ్రామ పంచాయితీ సర్పంచ్ కీసర నిర్మల, ఉప సర్పంచ్ పి కృష్ణ వేణి ఆధ్వర్యంలో జేసీబీని తెప్పించి రోడ్డులో అడ్డుగా ఉన్న చెట్లు,కొమ్మలు, ముళ్లకంపలను తొలగింపచేసే కార్యక్రమం మొదలు పెట్టారు. వ్యవసాయ రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు పెరగడం వల్ల పలు సందర్భాల్లో ఆ వ్యవసాయ రోడ్డు న వెళ్లే ద్విచక్ర, ట్రాక్టర్ ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం అందుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి ముళ్ల పొదలు జేసీబీ ద్వారా తొలిగించారు.
ఈ పనితీరును పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పేరువంచ



కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసర మోహన్ రెడ్డి, పరిమి భరత్, వార్డు నెంబర్ బడుగు వెంకటేశ్వర రావు, పంచాయితీ సిబ్బంది కొండపల్లి వంశీ,పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి

### – పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 20: వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బ్లాక్.. సి, రోడ్ నెం.5లో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి జలమండలిలో సోమవారం జరుగుతున్న ప్రజాపాలనలో భాగంగా డిజిఎం శ్రీనివాస్ రాజును కలిసి వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఇప్పటికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కి వినతినందించమని ,ఆయన అదేశాలమేరకు సోమవారం జలమండలి ప్రజావాణిలో వినతినందించినట్లు చంద్రారెడ్డి తెలిపారు. సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చంద్రారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్ , పాపిరెడ్డి నగర్ వాసులు వనం ఆంజనేయులు, భాస్కర్ గుప్తా, రమేష్, ఏ. చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల స్థలాలను కబ్జా చేసిన పాత్రికేయుడు...!

భీమదేవరపల్లి ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని బీసీ కాలనీలో నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలపై స్థానికంగా ఓ దినపత్రికకు చెందిన పాత్రికేయుడు కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్నాడు వాస్తవంలోకి వెళ్తే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేయడం జరిగింది. ఆ పట్టాలలో ఒక సంవత్సరం పద్ధతిలో ఇండ్లను నిర్మించుకోవాలని పట్టాలబ్బిదారులకు సూచించడం జరిగింది కానీ పట్టాలబ్యుదారులందరూ నిరుపేదలు కావడంతో అధికారులు వారికి 10 సంవత్సరాల గడువు ఇచ్చి ఇల్లు కట్టని వారికి ఆ పట్టాలను రద్దు చేయడం జరిగింది. అప్పుడు ఆ స్థలాలపై కన్ను వేసిన పాత్రికేయుడు ఎలాగైనా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకోవాలని సుమారు రెండున్నర గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి 2013-2014 ఎన్నికల సమయంలో కంటే ముందు సర్పంచులు పదవిలో లేని సమయంలో ఇల్లు నిర్మాణం చేపట్టాడు .దానిపై అనుమానం వచ్చిన బీసీ కాలనీవాసులు ఆ పాత్రికేయునిపై గ్రామపంచాయతీ లో ఫిర్యాదు చేయగా అప్పుడు అధికారులు కబ్జా చేసిన భూమిలో నిర్మాణం ఆపాలని ఆదేశించారు. అయినా కూడా కొద్దిరోజుల సమయం కోసం వేచి చూసి ఎన్నికల సమయంలో ఇల్లు నిర్మాణం పూర్తి పూర్తిచేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో తనకున్న పలుకుబడితో ఆ ఇంటికి నెంబర్ తీసుకున్నాడు అంతకుముందు ఎలాంటి అనుమతి లేకుండానే ఇల్లు నిర్మించినట్లు తెలుస్తోంది అనంతరం గ్రామపంచాయతీ అధికారుల సహాయంతో ఆ ఇంటి నెంబర్ పొందడంతో పాటు గ్రామపంచాయతీ రికార్డులలో తన పేరు నమోదు చేయించుకున్నాడు. ఇదే వ్యక్తి ముల్కనూర్ లోని మరో ఇద్దరికీ ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను వాళ్ల అవసరాలను ఆధారంగా చేసుకుని తక్కువలో కొనుగోలు చేసి అక్కడ కూడా ఇల్లు నిర్మించి వాటికి ఇంటి నెంబర్లు పొందినట్టు సమాచారం ఆ ఇల్లు కూడా సదరు పాత్రికేయుడు తన పేరు మీదికి గ్రామ పంచాయితీలో మార్పిడి చేసినట్లు సమాచారం ఈ వ్యవహారంపై అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తదుపరి పాలకవర్గ సమయం లోను సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ అంశంపై స్పందించి చర్య చర్య తీసుకుంటుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది ఇదే పాత్రికేయుడు గ్రామంలోని మరిన్ని ఇండ్ల స్థలాలను కూడా కబ్జా చేసి తన బంధువుల పేరు మీదికి మార్చినట్లు సమాచారం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండవలసిన పాత్రికేయులు ఇలాంటి కబ్జాలకు పాల్పడడం బాధాకరమని దీనివల్ల మీడియా విలువలు దెబ్బతింటాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పూర్తి వివరాలు ఆధారాలతో కలిపి రేపటి సంచికలో వెలుగులోకి రానున్నాయి



## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...జిల్లా కలెక్టర్

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర): 'ప్రజావాణి' లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారుల నుంచి మొత్తం 125 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో విద్యుత్, భూ సంబంధిత సమస్యలు, పించన్లు, రేషన్. కార్డులు, గృహ నిర్మాణ, వ్యవసాయ, ఉపాధి అంశాలపై విన్నపాలు వచ్చినట్లు వెలువరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగులో ఉంచకుండా ప్రతీ ఫిర్యాదుపై సమయపాలన పాటించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, డీఆర్డీఓ శ్రీనివాస్, మైనారిటీ అధికారి రాజేశ్వరి, జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారలు, తహసీల్దారులు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి విరాళం

### సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.

వెల్దండ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర.) మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెనకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా ఆలయ కమిటీ సభ్యులు కలిశారు.

ఆలయ నిర్మాణం కోసం 51000 వేల రూపాయల విరాళం చెక్కును అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ దేవతల ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన పాండు,వార్డు సభ్యులు శేఖర్,ఆనంద్,నిరంజన్, ఆనంద్ ,గోరటి భరత్ ,డేవిడ్,రాజు,చంద్రమౌళి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,సంజీవ,చిన్న,సుధాకర్ ,కిరణ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు

### - మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి

మందమర్రి,రామకృష్ణాపూర్ ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : మండలకేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు విద్యానగర్‌లో మెయిన్ స్ట్రీమ్ డ్రైన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి - రాజారమేష్ పరిశీలించారు. వర్షాకాలంలో మురికినీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో, ఆమె అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు రాకముందే కాలువల్లో పూడిక తీయిస్తామని, ప్రత్యేక నిధులతో కొత్త డ్రైన్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరి, మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, లక్ష్మీకాంత్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ భవన్ స్థలం కాపాడాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

బెల్లంపల్లి ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని అంబేడ్కర్ ఫంక్షన్ హాల్ స్థలం ఆక్రమణకు గురైందని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకుని ఖాళీ చేయించాలని కోరారు.

ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. అంబేడ్కర్ ఫంక్షన్ హాల్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, దానిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కుంభాల రాజేష్,రత్నం ఐలయ్య,గొడిసెల శ్రీహరి, కామెర దుర్గయ్య, దాసరి భానయ్య, బొంకురి రామచందర్, సుంకిత సమ్మయ్య, కుష్ణపెల్లి రాజలింగు, బందెల మురళి, గొడిసెల చంద్ర మొగిలి, పైడిమల్ల చంద్రశేఖర్, నాతరి కిరణ్, గజ్జల రాంనాథ్, ఎలుక ఆకాశ్, పట్టి నవీన్, మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులుగా జన్మించడం మన అదృష్టం

### పూజ శ్రీ హరాచారి నారాయణ స్వామీజీ



బైంసా :ఏప్రిల్ 20:విజన్ ఆంధ్ర. భారతదేశంలో హిందువులుగా జన్మించడం మనం ఎంతో అదృష్టవంతులమని శ్రీ హరాచారి నారాయణ స్వామీజీ అన్నారు ఆదివారం రాత్రి బైంసా పట్టణంలోని గోపాల్ నగర్ లో ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు అన్ని ధర్మాల్లో కెల్లా హిందూ ధర్మం చాలా సనాతనమైంది అదే విధంగా పవిత్రమైందని ఆయన అన్నారు భగవంతునిపై నిష్ట ఏకాగ్రతతో భక్తి చేసినట్లయితే ప్రతిఫలం లభిస్తుందన్నారు పిల్లలు నేటి టెక్నాలజీ తో పాటు భక్తి భావనలతో సంస్కారంతో పెంచే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదైనా అన్నారు తమ పిల్లలు ఎవరితో ఫోన్లో మాట్లాడుతున్నారు ప్రతిరోజు వారి భావన ఎలా ఉంటుంది అని ఆలోచించి వారి జీవితాలు నాశనం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులడే అని అన్నారు. అనంతరం ప్రధాన వక్తగా శ్రీకృష్ణ శాస్త్రి విజయభాస్కర్ గారు ప్రసంగిస్తూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రంభించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశంలో ఒక్క లక్ష హిందూ సమ్మేళనాలు జరపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు పిల్ల తమ పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలకు పంపించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు చింతపండు రజిత మహేష్. ఆమోల్ ఆర్ఎస్ఎస్ జిల్లా స్థానిక నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు స్థానిక రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులతో మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ సంభాషణ

### - సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

కాటారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర ) : కాటారం మండలం లోని దేవరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆత్మీయంగా ముచ్చటించారు. సోమవారం దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థుల తో మంత్రి శ్రీధర్ బాబు మమేకమై విద్య, లక్ష్యాలు, భవిష్యత్ అవకాశాలపై చర్చిస్తూ వారికి ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడి చదివే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించగలడని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ కాలంలో, విద్యార్థులు కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చిన మంత్రి, వారందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగే ఆమని సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మొగిలి రాజకుమార్ యాదవ్ ,పాఠశాల ఉపాధ్యాయులు,



సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానాన్ని అందించాలి

బి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

బి ఆదర్శలో వైభవంగా 36వ వార్షికోత్సవ వేడుకలు

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పరిజ్ఞానాన్ని అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన 36వ వార్షికోత్సవ, గ్రాడ్యుయేషన్ ఫెస్ట్, కల్చరల్ కార్నివాల్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. 36 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఆదర్శ విద్యా సంస్థ అందిస్తున్న సేవలను అభినందించి, పలువురు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బాల్యంలో మంచి విద్య, విలువలకు అలవాటు పడితే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పాఠశాలలు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు దబ్బుట రాజేష్ , గంట దేవదాసు, పసుల మొగిలి, కొట్టె శ్రీహరి, ప్రభాకర్, మల్లయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

(ఎంపీడీవో) కార్యాలయంలో సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి సొంత నిధులతో

# వాటర్ డిస్పెన్సర్, కూలర్ దానం



చౌటకూర్ ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో ఈ రోజు చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి తన సొంత నిధులతో వాటర్ డిస్పెన్సర్ మరియు కూలర్‌ను అందజేశారు. ఈ దానపరిచయ కార్యక్రమంలో ఎంపీడీవో కె. శంకర్ శాలువాతో సర్పంచ్‌ను సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీఓ పి. సువర్ణ, జూనియర్ అసిస్టెంట్ మహేశ్వర్ రెడ్డి, శైలజ, పంచాయతీ కార్యదర్శి సందీప్, కంప్యూటర్ ఆపరేటర్లు యాదగిరి, వహీద్ తదితరులు పాల్గొని, సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి ఈ సామాజిక సేవా ఉద్యమం మండల అధికారుల పని సౌకర్యాలను మెరుగుపరచడంలో మైలురాయిగా మారింది. గ్రామీణ అభివృద్ధికి విస్తరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మార్గదర్శకాలుగా ఉంటాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

ఉరవకొండ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): ఉరవకొండ మండలంలోని పెన్నాహో?బిలంలో వెలసిన ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరాల ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ, అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ రమేష్ బాబు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుంచి ప్రారంభవం అవుతున్నాయని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రేగాటి నాగరాజు,సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ చార్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చౌటకూర్ మండల కేంద్రంలోని రేషన్ దుకాణం తనిఖీ

**- దుకాణాన్ని తనిఖీ చేసిన ఆర్ఐ ప్రమోద్ కుమార్**



చౌటకూర్ ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండల కేంద్రంలోని రేషన్ దుకాణాన్ని సోమవారం ఆర్ఐ ప్రమోద్ కుమార్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన యువకుడు బోనాల గంగారం తాసిల్దార్‌కు రేషన్ పంపిణీలో అవకాశాలు జరుగుతున్నట్లు ఫిర్యాదు చేసిన తర్వాత అధికారులు రంగంలోకి దిగారు. ఫిర్యాదు మేరకు ఆర్ఐ ప్రమోద్ కుమార్ రేషన్ దుకాణానికి సందర్శించి నిల్వలు, రికార్డులు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు.తనిఖీ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఐ ప్రమోద్ కుమార్, రేషన్ డీలర్ సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. గ్రామస్థులు చాలామంది రేషన్ దుకాణం సాధారణంగా నిర్ణీత సమయానికి తెరవడం లేదని, సరైన సమయంలో రేషన్ సరుకులు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు సమయానికి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులను నిర్వహించాలని, నిర్ణీత సమయంలో రేషన్ దుకాణం తప్పనిసరిగా తెరవాలని ఆర్ఐ సూచించారు. నిల్వలు సరైన విధంగా నిర్వహించాలని, లబ్ధిదారులకు పారదర్శకంగా పంపిణీ చేయాలని కూడా ఆదేశించారు.ఇదే సందర్భంలో రేషన్ డీలర్ మాట్లాడుతూ, "రోజు మధ్యాహ్నం మళ్లీ మూడు రోజులు వేసుకుంటే ఎందుకు పని చేయాలి? నేనే పని అయిపోయి వచ్చి కథ 600 బ్యాగులు ఇస్తాను. అయితే అది ఫాస్ట్‌గా పంపిణీ చేస్తే బాగుంటుంది. సార్, నీరు వస్తారు కదా, అంతలో ప్రజలు అడుగుతున్నారు. ప్రజలు ఎప్పుడు వచ్చినా, ఎందుకు వచ్చారు, ఎవరితో మాట్లాడారు... అన్న వివరాలను ప్రజలే బాగా చెబుతున్నారు. సార్, ప్రజలను అడగండి, అందరు చెప్తారు. నిన్న రాత్రి కూడా వచ్చాను, నిన్నే ఫిర్యాదు చేశారు. అవి అమ్మని అడిగి చూసుకోండి. స్టాక్ ఉంటే దుకాణం మూసేయాలి కదా. చూసిన తర్వాత ఏం చేస్తారో చూడాలి. ఆయన సార్, నేను రోజుకు సరుకులు ఇస్తాను, కానీ కొంచెం లేట్ అవుతుంది. రోజు పొద్దున 8 గంటలకు వస్తున్నాను, 8 నుంచి రాత్రి వరకు ఇవ్వగలను" అని చెప్పినట్లు వివరించారు.

# అభయ ఆసుపత్రిలో అబార్షన్..!?

**- రెండు రోజులుగా పిల్స్.. గర్భస్రావం కాకపోడంతో ఉద్రిక్తత**

**- విషయం బయటపడగానే మహిళను పంపించివేసిన యాజమాన్యం**

**- భార్య ప్రాణాలకు ఏమైనా ఐతే హాస్పిటల్ దే బాధ్యత : భర్త ఆందోళన**

**- పోలీసులకు ఫిర్యాదు.. చర్యలపై ఉత్కంఠ**




బోడుప్పల్, ఏప్రిల్20(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ లోని అభయ ఆసుపత్రి మరోసారి వివాదంలో చిక్కుకుంది. శృతి (20) అనే గర్భిణి, భర్తతో గొడవ తర్వాత గర్భం తొలగించుకోవాలని నిర్ణయించుకుని ఆసుపత్రిలో చేరినట్టు సమాచారం. అక్కడ డాక్టర్లు రెండు రోజులుగా గర్భస్రావం కోసం మాత్రలు ఇచ్చినప్పటికీ,గర్భస్రావం కాకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఈ విషయం బయటకు రావడంతో ఆసుపత్రి యాజమాన్యంపై అనుమానాలు మరింత పెరిగాయి. ఆరోపణల వెల్లవెత్తడంతో ఘటన వెలుగులోకి వస్తుందన్న భయంతో గర్భిణిని ఆసుపత్రి నుంచి పంపించివేసినట్లు తెలుస్తోంది. సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

నా భార్యకు ఏమైనా అపాయం జరిగితే పూర్తిగా ఆసుపత్రి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత వహించాలని బాధితురాలి భర్త తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించాడు.

ఇక ఈ ఘటనపై భర్త 100కు కాల్ చేసి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ప్రాథమిక వివరాలు సేకరించినట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారా....? వైద్యుల పాత్రపై విచారణ జరిపిస్తారా....? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ వ్యవహారంపై డాక్టర్ ను చరవాణిలో సంప్రందించగా వాళ్ళ ఇష్టానుసారంగానే చేశాం. ప్రైవేట్ ఆసుపత్రుల నిర్లక్ష్యంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

# రైతు భరోసా నిధుల విడుదలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన రైతులు, అధికారులు

చౌటకూర్ ఏప్రిల్ 20 ( విజన్ ఆంధ్ర) :-మండల కేంద్రమైన చౌటకూర్ రైతు వేదికలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతులు, అధికారులు ఆసక్తిగా వీక్షించారు. చౌటకూర్ మండలంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ అదనపు జిల్లా వ్యవసాయ అధికారి (ఏ డి ఏ ) రమాదేవి మండల వ్యవసాయ అధికారి ప్రావీన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఏ ) దత్తు రాజ్ పాల్గొన్నారు. అలాగే చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి పోసాని పల్లి గ్రామ సర్పంచ్ బలరాజ్ మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రైతులకు అందజేస్తున్న రైతు భరోసా పథకం ప్రాముఖ్యతను



వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు పెట్టుబడి సాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ సహాయం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. రైతులు ఈ నిధులను సద్వినియోగం చేసుకొని పంట ఉత్పత్తిని పెంచాలని సూచించారు.

మండల వ్యవసాయ అధికారి ప్రవీణ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. రైతులు తమకు సంబంధించిన సమస్యలను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా తమకు ఆర్థికంగా ఎంతో సహాయం అందుతోందని, వ్యవసాయం చేయడానికి ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రైతుల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాణిక్య రెడ్డి ఉస్మాన్, నరేందర్ రెడ్డి జైపాల్ రెడ్డి ఆంధ్ర నారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో అమృత్ 2 లో భాగంగా ఖానాపూర్ చెరువు పునరుద్ధరణ పనులు. ఎమ్మెల్యే, ఎంపీ,లతో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వారిచే అమృత్-2 లో భాగంగా ఖానాపూర్ చెరువు పునరుద్ధరణ కొరకు 3.14 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే పాయల్ శంకర్ , ఎంపీ గోడం నగేష్ లతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ అదిలాబాద్ పట్టణంలో 49 వార్డుల అభివృద్ధి కొరకు సుమారు వందకోట్ల రూపాయలు నిధులు త్వరలో రానున్నాయని ఆ నిధులతో అదిలాబాద్ పట్టణంలో రోడ్లు ,నాళాలు ,కాలవాట్లు,సిసి రోడ్లు అన్నీ రకాల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ అరుణ్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు

ముధోల్:20ఏప్రిల్:విజన్ ఆంధ్ర : అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ను దశలవారీగా మంజూరు చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడల రాజేశ్వర్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంత టి కళను సహకారం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఇందిరమ్మ లబ్ధిదారులు రాజేశ్వర్, కిషన్ లకు అభినందనలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా దత్త మందిర ఆలయంలో ఎమ్మెల్యే పూజలను నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, వీడిసి అధ్యక్షులు విట్టల్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో అన్వర్ అలీ,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్,మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపిటీసీ దేవోజీ భూమేష్,నాయకులు ఏజాజోద్దీన్ ధర్మపురి శ్రీనివాస్, పతంగి కిషన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీకి ఘన సన్మానం

ముధోల్:20ఏప్రిల్:విజన్ ఆంధ్ర : ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన పతంగి కిషన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా ఇటీవల నియమితులయ్యారు. సోమవారం ఆయనను రైతు నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, వార్డు సభ్యులు అజీజ్, ఆత్మ జిల్లా డైరెక్టర్ నల్లోల్ల పోతా రెడ్డి, నాయకులు గోవింద్ పటేల్, రాజు లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా ఎన్నికైన పతంగి కిషన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపు కొరకు కార్యకర్తలతో కలిసి కష్టపడి పని చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా కార్యవర్గ సభ్యుల్లో సెక్రెటరీగా అవకాశం కనిపించినందుకు పార్టీ కోసం శయాశక్తులు కృషి చేస్తామని అన్నారు.



# పోషణ పక్వాడ కార్యక్రమం

టేకులపల్లి, ఏప్రిల్ 20: టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ కే.ఎం. తారా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాలపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యాభివృద్ధికి సరైన పోషణ ఎంత ముఖ్యమో వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయ శాసనసభ్యులు కోరం కనకయ్య , జిల్లా స్థాయి అధికారి స్వర్ణలత లెలిన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతో పాటు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అలాగే అంగన్వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న పోషణ కార్యక్రమాలు తల్లులు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జిల్లా మహిళా అభివృద్ధి అధికారి తల్లులను ఉద్దేశించి పోషకాహారం



అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ , ప్రాజెక్ట్ సూపర్వైజర్లు బి.నిర్మల, కె.అనురాధ, ఎం.డి ఖలీదా బేగం, వాసవి, హిమబిందు, విజయకుమారి, పుష్ప, అన్నపూర్ణ, స్వరాజ్యలక్ష్మి, కోరం సురేందర్ పాల్గొన్నారు. మండలంలోని అంగన్వాడీ టీచర్లు, తల్లులు, ఆయాలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ

జన్నారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : అంగన్వాడీ టీచర్లు విధులను మరింత సమర్థవంతంగా నిర్వ హించడానికి ప్రభుత్వం సెల్ పోల్ లను అందిస్తుం దని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు దుర్గం లక్ష్మీనారాయణ,సయ్యద్ ఫసిఉల్లా అ న్నారు. సోమవారంరోజున మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో అం గన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ, స య్యద్ ఫసిఉల్లా అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అంగన్వాడీ టీచర్లు రోజువారీ విధులను మ రింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభు త్వం సెల్ ఫోన్లను పంపిణీ చేస్తుందని పిల్లల హాజ రు, గర్భిణీ స్త్రీల వివరాలు, పోషణ కార్యక్రమాల వివరాలు సకాలంలో నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేసేందుక ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడతాయ ని అన్నారు.ఈ



కార్యక్రమంలో తహసీల్దార్ బక్క య్య, ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, ఐసిడిసి సూపర్వైజ ర్ రేష్మ, పోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కు భూ మేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజా ఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, సయ్యద్ ఇసాక్ ,గుర్రం మోహన్ రెడ్డి, నందునాయక్, ధుమల్ల రమే ష్, ఇందయ్య, ముత్యం సతీష్, ప్రవీణ్, షాకిర్, తది తరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

### జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి ధీమా

?చర్ల, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): ఏ ఎన్నికలు వచ్చినా రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీయే విజయం సాధిస్తుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి పిలుపునిచ్చారు.

?సోమవారం చర్లలో విజయకుమార్ నాయుడు అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు

?కార్యకర్తలే పార్టీ బలం గా ముందుకు సాగుతాం పదవుల కంటే పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి అసలైన వెన్నుదన్నని, కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందని, ఎన్నికల వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు,

?పేదల పక్షపాతిగా పనిచేస్తామని దేశంలో మరెక్కడా లేని విధంగా చారిత్రాత్మకమైన సన్నబియ్యం పంపిణీ పథకంతో పేదల కడుపు నింపుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. పేదల సొంత ఇంటి కలను కూడా ప్రభుత్వం త్వరలోనే నెరవేరుస్తుందని చెప్పారు



అభివృద్ధి పథంలో నియోజకవర్గం

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు గతానికి భిన్నంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో ఆకాంక్షతో పనిచేస్తున్నారని వెల్లడించారు, రానున్న పరిషత్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు.

?ఈ కార్యక్రమంలో నాయకులు పోలిన లంక రాజు, పొట్టు బ్రహ్మానంద రెడ్డి, గుండేపూడి భాస్కర రావు, ఇర్పా వసంత్, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి మోహన్ రావు పటేల్ పరామర్శ

ముధోల్:20ఏప్రిల్:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ గంటోళ్ల శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ సోమవారం ముధోల్ లో మాజీ సర్పంచ్ గంటోళ్ల శ్రీనివాస్ ను కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని చూసుకోవాలని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈయన వెంటనే సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్,మాజీ సర్పంచ్ అనిల్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ధర్మపురి సుదర్శన్ తోపాటు తదితరులున్నారు .



# ఐడీఓసీ లో లంబాడీ సంస్కృతి ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలి

## -సేవాలాల్ సేన డిమాండ్

కొత్తగూడెం ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (×ఐడీఓసీ) ప్రాంగణంలో లంబాడీ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీ గిరిజన తెగకు ప్రత్యేకమైన ఆహార్యం,భాష మరియు విశిష్టమైన సంస్కృతి ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలోనూ,అస్తిత్వంలోనూ ఈ తెగ ప్రధాన పాత్ర పోషిస్తోందని గుర్తుచేశారు. అయితే నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వర్గాల ప్రాతినిధ్యానికి నిలయంగా ఉండాలని కానీ అక్కడ లంబాడీ సంస్కృతిని చాటిచెప్పే గుర్తులు లేకపోవడం నిరాశ కలిగిస్తోందని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రాంగణంలోని సుందరీకరణలో భాగంగా లంబాడీ మహిళా సంప్రదాయ దుస్తులు, సంప్రదాయ నృత్యం(లంబాడీ నృత్యం)ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లాకు వచ్చే



సందర్శకులకు ఇక్కడి గిరిజన వైవిధ్యం తెలిసేలా తగిన ప్రాముఖ్యత కల్పించాలినీ

జిల్లా అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి గిరిజన సంస్కృతిని గౌరవించేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జనగణన శిక్షణను పకడ్బందీగా నిర్వహించాలి:

### -అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): జాతీయ జనగణన దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ. ప్రతి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలి అని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. స్థానిక వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 18, 20, 21 తేదీల్లో మొదటి విడతగా శిక్షణ కొనసాగుతోంది. డిజిటల్ విధానంలో సమాచార నమోదు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, గృహాల నంబరింగ్ వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, ట్రైనర్లు శివరాం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం భద్రత ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ఎస్పీ, కలెక్టర్

కాటారం, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తురుపల్లిలో జరిగే భారీ బహిరంగ సభస్థలిని రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి సిరి శెట్టి సంకీర్త్, ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పలువురు అధికారులు సభాస్థలిని పరిశీలించారు . సభా ప్రాంగణాన్ని కలియ తిరుగుతూ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. సభకు వచ్చే సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులతో వారు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లతో కలిసి కాటారం



లో సీఎం సభ ఏర్పాట్లను పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సభ విజయవంతం కావడానికి అవసరమైన వేదిక, ప్రజల కూర్చొనే ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు. అలాగే వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లతో కలిసి సభా ప్రాంగణాన్ని సందర్శించారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి భూపాలపల్లి జిల్లాకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సభ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక ఏర్పాట్లను వారు సమగ్రంగా పరిశీలించారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హెలిప్యాడ్‌ను కూడా పరిశీలించారు. అదనంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల సౌకర్యాలపై అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# కేసుల సత్వర పరిష్కారం కోసం న్యాయవాదులు కృషి చేయాలి

ప్రొద్దుటూరు,ఏప్రిల్ 20 : (విజన్ ఆంధ్ర) న్యాయస్థానాల్లో ఉన్న పరిమిత అవకాశాలను సద్వినియోగించుకుని. కేసులను సత్వరవే పరిష్కరించేందుకు కృషిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. సోమవారం ప్రొద్దుటూరులో నూతనంగా నిర్మించిన VIII అదనపు జిల్లా ఒ సెషన్స్ కోర్టు మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల నూతన భవన సముదాయాలను. గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బాలాజీ మెడమల్లి, కడప ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. సి. యామిని, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి మారుతి ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి కె. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ

ప్రొద్దుటూరు న్యాయస్థానానికి ఉన్న 135 ఏళ్ల విశిష్ట చరిత్రను గుర్తుచేస్తూ,ప్రజలకు మరింత సమర్థవంతమైన న్యాయసేవలు అందించేందుకు ఈ నూతన కోర్టుల స్థాపన ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. ఈ నూతన కోర్టు భవన ఏర్పాటుకు కృషి చేసిన ప్రొద్దుటూరు బార్ అసోసియేన్ అధ్యక్షులు, సభ్యులకు అభినందనీయం అన్నారు. ఈ కోర్టులో న్యాయవాదులు, కక్షిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకుని.. కేసులు సత్వరమే పరిష్కారాలు అయ్యేలా న్యాయవాదులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గమ్యం చేరుకున్నపుడే గమనం సార్థకం అవుతుంది" అని ఆయన యువ లాయర్ల ఆయన ఇచ్చిన సందేశం కొండంత స్ఫూర్తిని నింపింది.

రాష్టంలో బార్ అసోసియేషన్ భవనాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. న్యాయస్థానాల్లో సరైన కనీస, మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే. కేసుల పరిష్కారం పెండింగ్ లేకుండా సులభతరం అవుతుందన్నారు. న్యాయవ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో సహాయ సహకారాలుఅందిస్తున్నాయన్నారు. న్యాయ వ్యవస్థ ప్రజలకు చేరువ కావడం అత్యంత ముఖ్యమని, కొత్త కోర్టుల ఏర్పాటుతో కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు.

విశిష్ట అతిథి శ్రీ బాలాజీ మెడమల్లి గారు న్యాయ సేవల విస్తరణకు ఇది కీలక అడుగని అభిప్రాయపడ్డారు. ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. సి. యామిని గారు న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఎప్పటి నుండో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ కేసులను అనతి కాలంలో త్వరితగతిన పరిష్కరిస్తున్న జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు.

కడప ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. సి. యామిని మాట్లాడుతూ. భౌగోళికంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ప్రొద్దుటూరు నియోజకవర్గ కేంద్రంలో కోర్టు నూతన భవన సముదాయం ప్రారంభోత్సవం చేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ కేసుల సత్వర పరోష్కారం కోసం. అన్ని కోర్టులో సరైన మౌలిక సదుపాయాలను కల్పించి. వ్యయ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా అదనపు బెంచ్ కోర్ధులను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. న్యాయ వ్యవస్థలో మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాలో తనవంత సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలియజేసారు. కార్యక్రమంలో చివరగా బార్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ముందుగా నూతన కోర్టు భవన సముదాయాలను గౌరవ రాష్ట్ర హైకోర్టు పరిపాలనా న్యాయమూర్తి శ్రీ జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా ఆయనతో పాటు ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో గౌరవ శ్రీ జస్టిస్ బాలాజీ మేడమల్లి పాల్గొన్నారు. పూజ అనంతరం సర్వ మతాల సాక్షిగా న్యాయ వ్యవస్థ సుభిక్షంగా నడవాలని.. అర్చక, ఫాస్టర్, మౌజం మత గురువులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కడప 2వ అదనపు జిల్లా న్యాయమూర్తి కె. సత్య కుమారి గారుతో పాటు ఇతర న్యాయ మూర్తులు, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచింది ప్రజా ప్రభుత్వం

**-కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం రోజున స్మృతివనం ఏర్పాటుకు ఆదేశాలు**

**-ఇంద్రవెల్లి సంస్మరణ సభలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



ఇంద్రవెల్లి, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర): ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి అర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్ ఎస్పీ మహాజన్ మరియు ఆదివాసీ నాయకులు ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ ఇంద్రవెల్లి అమరవీరులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధికారకంగా సంస్మరణ సభ నిర్వహించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే, ముఖ్యమంత్రి కి ఆదివాసులు పట్ల అపారమైన నమ్మకం, ప్రేమ ఉంటాయని ఆయన మొదలుపెట్టె ప్రతి కార్యక్రమానికి ముందుగా ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యత ఇస్తారు, అనాడు పిసిసి అధ్యక్షుడిగా దళిత, గిరిజన దండోరాతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన వెంటనే ప్రమాణస్వీకారం రోజున కోటి రూపాయలతో ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివనం ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు, ఆదివాసులు భూమి, భుక్తి, విముక్తి కొరకు పోరాటం చేసి అమరులైన ఆదివాసీల కుటుంబాలకు పెద్దన్నాల అండగా నిలిచిన ఘనత ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుంది, మంత్రివర్యులు సీతక్క అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరవీరుల కుటుంబాలను కలుస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశాం, ఐటీడీఏ ద్వారా అమరవీరుల కుటుంబాలకు రుణాలు అందించాం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆర్థికంగా వారికి తోడుగా నిలిచాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరుకు చోటు కల్పించాలి

## - బెల్లంపల్లిలో నిరసన



బెల్లంపల్లి ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రం సమర్పించి కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

సంఘం అధ్యక్షుడు వంగల చక్రపాణి, కార్యదర్శి దామెర విజయ్, మాజీ అధ్యక్షుడు బాసబోయిన పోతరాజులు మాట్లాడుతూ, బీసీఏ జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్‌లో అధికారికంగా ఉన్నప్పటికీ కుల గణనలో చోటు లేకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్నికుల క్షత్రియ జాబితాలో గంగపుత్రులను చేర్చడం పట్ల కూడా అసహనం వ్యక్తం చేశారు.

ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మెట్టు సాయికుమార్ స్పందించి తమ సంఘాన్ని కుల గణన జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గంగపుత్ర కులస్తులందరూ ఏకమై నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దామీర సదానందం, ప్రధాన కార్యదర్శి మాదరబోయిన మల్లేష్, కోశాధికారి పెద్దపల్లి రామస్వామి, మాజీ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగేందర్, సభ్యులు జీదుల రాములు, మాదరపోయిన గోపాల్, ముద్రగడ వెంకటి, పెద్దపల్లి మల్లయ్య, గరిగె రాజ్‌కుమార్, రాసకట్ల శంకర్, జీదుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పాలిటెక్నిక్‌లో ప్రిన్సిపల్ వివాదం

**- విద్యార్థులతో పనులు చేయించారు!**

**- కుర్చీలు మోస్తున్న విద్యార్థులు**

చౌటకూర్ ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం శివ్వంపేట పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ సూర్యనారాయణ చర్యలు వివాదాస్పదంగా మారాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదివారం కళాశాల ఆవరణలో న్యూలాండ్ పరిశ్రమ నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను ప్రారంభించారు.

లిమంత్రి కార్యక్రమం తర్వాత షాకింగ్ ఘటన!లి

మంత్రి కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రిన్సిపల్ సూర్యనారాయణ, అధ్యాపక సిబ్బంది విద్యార్థులను పనులకు దించారు. సభ కోసం ఏర్పాటు చేసిన టెంటులోని కుర్చీలు, బెంచీలు, తర సామగ్రి అన్నీ విద్యార్థులతోనే మెయించారు. కళాశాలలో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ, చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు ఇలాంటి కార్యాలు అప్పగించడం గురించి తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి.

లిస్థానికుల్లో ఆగ్రహం!లి

విద్యార్థులను కుర్చీలు మార్చే పనులకు ఉపయోగించడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. "విద్యార్థులు చదువుకోవడానికే వచ్చారు, కూలీలా పని చేయించడం ఇదేనా?" అంటూ స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కళాశాలలో తగిన సిబ్బంది లేకపోవడం కాదు, ఇలాంటి పద్ధతులు అనుచితమని విమర్శకులు చెబుతున్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నిర్మల్, ఏప్రిల్ 20. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల కేంద్రానికి చెందిన కుంచ పుల్ల నర్సింలు వయసు 68 సం.లు బర్రెల కాపరి తేదీ 19 4 2026 రోజున మధ్యాహ్నం 12:30 గం.ల ప్రాంతంలో బర్రెల్ని మేపడానికి ఊరు చివరన ఉన్న చెరువునకు వెళ్లి బర్రెల్ని మేపుతుండగా కొన్ని బర్రెలు నీటిలోనికి వెళ్లడంతో నర్సింలు బర్రెలను ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు మృతుని కుమారుడు కుంచపుల్ల సాయిలు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రావణి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది



# సమసమాజ స్థాపకులు గొప్ప సంఘ సంస్కర్త బసవన్న

**బసవేశ్వరుడి జయంతి వేడుక సభలో ఇంచార్జి డీఆర్వో వెంకటపతి**

కడప,ఏప్రిల్ 20 :( విజన్ ఆంధ్ర) వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచివేసి, ఒక సమ సమాజాన్ని స్థాపించిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వరుడు (బసవన్న) అని ఆధునిక సమాజానికి ఆయన చరితం ఆదర్శనీయం అని ఇంచార్జి డీఆర్వో వెంకటపతి అభివర్ణించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సభాభవన్ లో యువజన సంక్షేమ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో.సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త బసవేశ్వరుడి జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిఆర్వో వెంకటపతి మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా ప్రతి ఏడాది నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఏడాది వైశాఖ మాసం మూడవ రోజును ఆయన జన్మదినంగా చరిత్ర పరిగణించడం జరిగిందని. ప్రస్తుతం బసవేశ్వరుని జయంతి వేడుకను జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆయన చెప్పిన వాక్కులు.నేటి సమాజానికి ఆదర్శనీయం అన్నారు.



హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు (1134–1196) ఒకరని. సమాజంలో అందరూ సమానమేనని సత్యాన్ని ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పిన సంఘ సంస్కర్త అన్నారు. అందుకే ఆయనను బసవన్న, బసవుడు, విశ్వగురు అని పలువురు సామాజిక సంఘ పెద్దలు పిలుస్తారన్నారు. సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు లింగాయత ధర్మాన్ని స్థాపించారన్నారు.

కర్ణాటక రాష్ట్రం బాగేవాడిలో జన్మించిన బసవేశ్వరుడి తండ్రిదండ్రులు మాదిరాజు, మాదాంబలు. ఉపనయనం చేస్తున్న తల్లిదండ్రులను వదలి కూడలసంగమ అనే పుణ్యక్షేత్రం దగ్గరకు చేరి. అక్కడ ఉన్న సంగమేశ్వరుణ్ణి నిష్ఠతో ధ్యానించాడు. చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అభ్యసించిన ఆయన 12వ శతాబ్దంలోనే కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా స్థానం సంపాదించారు.

అనతి కాలంలోనే భాండాగారానికి ప్రధాన అధికారిగా పదోన్నతి పొంది భండారీ బసవడుగా ఖ్యాతినిపొందాడు.హాబసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో "లింగాయత ధర్మం"గా స్థిరపడింది. తెలుగులో సోమనాథుడు బసవపురాణం రాశారని శివుడే సర్వేశ్వరుడన్న విశ్వాసంతో శివతత్వ ప్రచారానికి పూనుకున్నారని.. అలా లింగాయత మతానికి బీజాలు వేశారన్నారు.

అప్పట్లో ఆడవారికి, దళితులకు ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావని.. అలాంటి కాలంలో బసవన్న సమాజంలో అణగరిన వారికి, మహిళలకు అన్ని హక్కులు కల్పించారన్నారు. వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచివేసి, ఒక సమాజాన్ని స్థాపించాడు. మానవతావాది, సంఘ సంస్కర్త అయిన బసవేశ్వరుడు.కుల, మత వర్ణ, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించా రన్నారు. ఆ వ్యవస్థను రూపుమాపడానికి క్రీస్తు శకం 12వ శతాబ్దంలోనే పోరాటాన్ని సలిపిన సాంఘిక విప్లవకారుడు అన్నారు. బూజుపట్టినమూఢాచారాలకు, సంప్రదాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగరేసిన మొదటి సంఘ సేవకుడుగా బసవేశ్వరుడు ప్రాచుర్యం పొందారన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యుటీ కలెక్టర్లు రంగస్వామీ, శివరామిరెడ్డి, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, డిఆర్డీఏ పీడి రాజ్యాలక్ష్మి, డిపివో వెంకట సుబ్బయ్య, టూరిజం అధికారి సురేష్ కుమార్, లింగాయత్ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు గైర్హాజరు... తహసీల్దార్ కిష్టయ్య ఆగ్రహం




చౌటకూర్ ఏప్రిల్ 20( విజన్ ఆంధ్ర) : మండల తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో తహసీల్దార్ నామాల కిష్టయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ పలు శాఖల అధికారులు గైర్హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖతో పాటు మరికొన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి రావడం లేదని తహసీల్దార్ నామాల కిష్టయ్య పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లా స్థాయి అధికారులకు నివేదిక పంపుతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ సువర్ణ పశువైద్యాధికారి విశాల్, ఇరిగేషన్, పాపయ్య ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 15వ వార్డులో పోషణ పక్వాడ్



బెల్లంపల్లి ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం 15వ వార్డు టేకులబస్తీలోని అంగన్వాడి కేంద్రంలో ఈ రోజు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల వసంత మాట్లాడుతూ తల్లులు, పిల్లలు పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, సమతుల ఆహారం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, డాక్టర్ శిరీష, ఏఎన్ఎం సరిత సేవలందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రభావతి, టీచర్ ఏ. పద్మ, ఆయా కమలతో పాటు అంగన్వాడి కేంద్ర పరిధిలోని తల్లులు,పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సమానత్వమే లక్ష్యం.. బసవన్న బాటే సమసమాజ మార్గం

చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): కుల, లింగ, వర్ణ విభేదాలను వ్యతిరేకించి సమానత్వ సందేశాన్ని వ్యాప్తి చేసిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని కౌన్సిలర్లు పెద్దల దయాకర్, మనీషా అనంత్ రెడ్డి, మీనాక్షిసత్యనారాయణ, పేర్కొన్నారు. సోమవారం బసవేశ్వర జయంతి సందర్భంగా చేవెళ్ళ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 12వ శతాబ్దంలోనే సమసమాజ నిర్మాణానికి బాటలు వేసిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. మానవులంతా సమానమనే భావనతో లింగ వివక్షను, కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ లింగాయత ధర్మం ద్వారా సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టారని వివరించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి, నాయకులు బండారి చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్ పాగ, ప్రభు లింగం, మర్పల్లి కృష్ణారెడ్డి, అజీజ్ (లియాఖత్) జె.ఎం. సురేష్, వీరశైవ సమాజం మండల అధ్యక్షుడు కర్నే శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి... సమస్యల పరిష్కారానికి వేదికగా కుత్బుల్లాపూర్ జోన్

## జీడిమెట్ల--గాజులరామారం--దుండిగల్ సర్కిళ్లలో ప్రజల వినతులు స్వీకరణ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల, గాజులరామారం, దుండిగల్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు ప్రజల నుంచి స్పందన లభించింది. వివిధ సమస్యలతో బాధపడుతున్న పౌరులు సంబంధిత అధికారులను కలిసి తమ వినతులను సమర్పించారు.

**దుండిగల్ సర్కిల్లో ప్రజావాణి**

దుండిగల్ సర్కిల్-59 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజావాణి నిర్వహిస్తామని, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. హాజరైన అధికారులు: ఏసీపీ శ్రీనివాస్, ఐ/సి ఏఎంసీ లక్ష్మయ్య, డిప్యూటీ ఈఈ బాలమురళి, అన్వేష్ రెడ్డి, ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తులు: మొత్తం 2 దరఖాస్తులు అందగా, టౌన్ ప్లానింగ్ విభాగం నుండి 1, యూబీడీ విభాగం నుండి 1 ఫిర్యాదు నమోదైంది.

**జీడిమెట్ల సర్కిల్లో శానిటేషన్ సమస్యల వెల్లువ**

జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుండి గణనీయమైన స్పందన లభించింది. మొత్తం 6 దరఖాస్తులు అందాయి. శానిటేషన్ విభాగానికి సంబంధించిన సమస్యలే అధికంగా ఉండగా 3 ఫిర్యాదులు నమోదయ్యాయి. టౌన్ ప్లానింగ్ నుండి , రెవెన్యూ విభాగం నుండి ఒక్కొక్క దరఖాస్తు వచ్చింది. ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్న విషయాన్ని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**గాజులరామారం సర్కిల్లో రెండు ఫిర్యాదులు**

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో మొత్తం










2 ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి.

**త్వరిత పరిష్కారానికి అధికారుల ఆదేశాలు**

ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యల స్వరూపాన్ని బట్టి వెంటనే పరిష్కరించాలని జోనల్ అధికారులు సంబంధిత శాఖల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనకే ప్రజావాణి వేదికగా మారుతోందని, సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉట్నూర్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

## - 30 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, ఏప్రిల్ 20, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ మండలంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. పాత బస్టాండ్ నుండి ఐబీ చౌరస్తా వరకు రోడ్డు రెండు పక్కల సీసీ రోడ్డు మరియు 50 స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు టెంకాయ కొట్టిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ ఉట్నూర్ పట్టణాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాం. హద్దులు దాటిన నిర్మనలను తొలగించడంతో ప్రస్తుతం వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగిన, అభివృద్ధితో ఉట్నూర్ పట్టణం రూపురేఖలు మారుతాయి అన్నారు, అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అన్నారు.



ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక నిధులతో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఫైర్ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ రెసిస్టెన్స్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ మస్రత్ అలీ బేగం, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్ననాటి నుండి ఉన్నత లక్షణాల తో ముందడుగు వేయాలి

## అయ్యల సంతోష్

బాన్సువాడ ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర). విద్యార్థులు చిన్ననాటి నుండి ఉన్నత లక్షణాల తో ముందడుగు వేయాలని సామాజిక కార్యకర్త అయ్యల సంతోష్ సోమవారం తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా తాడ్కోల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో క్యారీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భం గా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ. చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాల ను సాధించే దిశగా అడుగులు వేయాలని, ఏపీజే అబ్దుల్ కలాం బోధించిన కలలను కనడి వాటిని సాకారం చేసుకోండి అనే విషయాన్నీ గుర్తుచేసుకుని అ దిశ గా కృషి చేయాలనీ, జ్ఞానాన్ని నైపుణ్యాల ను ఎంత ఎక్కువగా సంపాదిస్తే అంతగా సమాజం లో



గౌరవం ఉంటుందని, తల్లి దండ్రుల మాట, ఉపాధ్యాయుల మాటలు వింటేనే జీవితం అందంగా ఉంటుందని అన్నారు. వేసవి సెలవుల్లో సెల్ ఫోన్ కు, సామాజిక మధ్యమాల కు దూరంగా ఉండాలని, ఇళ్లలో ఉండే తోటి విద్యార్థుల కు చదువులో సహాయం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ లక్ష్మి భాయి, శివ పార్వతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్



కొత్తగూడెం ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) : సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2026-27 సంవత్సరం కు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు(బాలురు, బాలికలకు)మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 27 వ తారీఖు నుండి 21.05.2026 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని,ఆసక్తి కలిగిన పిల్లలు 27.04.2025,సోమవారం సాయంత్రం 5.00 గంటలకు ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఉ సిఎస్ఆర్ జి.వి..కిరణ్ కుమార్ పత్రికా ప్రకటన లో భాగముగా తెలిపారు.ఈ క్రింద తెలిపిన సమయాలలో తేదీ: 27.04.2026 నుండి 21.05.2026 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేసారు.అథ్లెటిక్స్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెశీ ఉదయం 6.00 గం నుండి 8.00గశీ సాయత్రం 5.30 గం - 7.00 గం వరకు

బాస్కెట్ బాల్ సిఈఆర్ క్లబ్,కొత్తగూడెం ఉదయం 6.00 గం నుండి 8.00గం సాయత్రం5.30 నుండి -7.00 గం వరకు,బాక్సింగ్/కరాటే ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం ఉదయం 6.00 గం నుండి 8.00గం సాయత్రం 5.30 గం - 7.00 గం వరకు ఫుట్ బాల్ ప్రకాశం స్టేడియం,కొత్తగూడెం ఉదయం 6.00 గం - 8.00గం సాయత్రం 5.30 గం నుండి 7.00 గం వరకు,వాలీబాల్ ప్రకాశం స్టేడియం కొత్తగూడెం ఉదయం 6.00 గం నుండి 8.00గం సాయత్రం 5.30 గం నుండి 7.00 గం, కుంపు ప్రకాశం స్టేడియం కొత్తగూడెం ఉదయం 6.00 గం - 8.00గం సాయత్రం5.30 గం - 7.00 గం వరకు డ్రాయింగ్ సింగరేణి హై స్కూల్ కొత్తగూడెంఉదయం 7.00 గం - 8.30గం ( ఉదయం మాత్రమే) జరుగుతాయని పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో,పైన తెలిపిన తేదీలు మరియు సమయాలలో పాల్గొని,క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగపరచుకోవలసినది గా తెలియజేశారు.

# బీహార్ నుంచి దూలపల్లికి అక్రమ తుపాకీ రవాణా గుట్టు రట్టు!

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): నగర శివార్లలో అక్రమంగా తుపాకులు విక్రయించాలని ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకుని కీలక నెట్‌వర్క్‌ను ఛేదించారు. బీహార్ రాష్ట్రం నుంచి మారణాయుధాలను రహస్యంగా తరలిస్తూ నగరంలో విక్రయానికి సిద్ధమవుతున్న ఇద్దరు నిందితులను పేట్ బషీరాబాద్ పోలీసులు, ఎస్ఓటి శేరిలింగంపల్లి జోన్ బృందం సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి వివరాలు వెల్లడిస్తూ, నిందితుల వద్ద నుంచి ఒక 7.65 ఎంఎం పిస్టల్, 8 సజీవ తూటాలు, రెండు ఖాళీ మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**నమ్మదగిన సమాచారం... మెరుపు ఆపరేషన్**

విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు దూలపల్లి ప్రాంతంలోని వికాస్ ఇండియన్ గోదాం వద్ద గూఢచారి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా అక్రమ ఆయుధాల వ్యాపారం వెలుగులోకి వచ్చింది. బీహార్ నుంచి రైలు మార్గం ద్వారా రవాణా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో నిందితులు సంచలన విషయాలు వెల్లడించారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాకు చెందిన ఖాజల్ సింగ్ వద్ద నుంచి పిస్టల్ కొనుగోలు చేసి, రైలు మార్గంలో ఎవరికి అనుమానం రాకుండా దూలపల్లికి తీసుకొచ్చినట్లు ఒప్పుకున్నారు. నగర పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు తేలింది. నిందితుల వివరాలు; అరెస్టైన వారిద్దరూ బీహార్ రాష్ట్రంలోని రోహ్‌తాస్ జిల్లాకు చెందినవారే:

వికాస్ కుమార్ (22) -- దూలపల్లిలో కూలీ, వంశ్‌రాజ్ రామ్ (31) -- డ్రైవర్, ప్రస్తుతం దూలపల్లిలో నివాసం ఉంటున్నాను.

**ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు**

నిందితుల వద్ద ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేకపోవడంతో, పోలీసులు ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయం ఉన్న అవకాశాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

**పోలీసుల అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది**

సమయానికి చర్యలు తీసుకున్న పోలీసుల అప్రమత్తతతో నగరంలో పెద్ద ప్రమాదం తప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన పోలీసు సిబ్బందిని డిసిపి కోటిరెడ్డి అభినందించారు.

# డయాలసిస్ రోగికి చేయూత...మానవత్వానికి నిదర్శనం

గోదావరిఖనిరూరల్,ఏప్రిల్,20(విజన్ఆంధ్ర)పెద్దపల్లి,అనారోగ్యంతో పోరాడుతున్న డయాలసిస్ రోగికి సమాజం నుంచి అందిన సహాయం మరోసారి మానవత్వాన్ని ప్రతిబింబించింది.పెద్దపల్లి పట్టణానికి చెందిన శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో, సోమవారం,తురకల మద్దికుంట గ్రామానికి చెందిన డయాలసిస్ బాధితుడు రాచకొండ లక్ష్మణ్‌కు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయాన్ని పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ములుగురి కమల్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ములుగురి కమల్ మాట్లాడరు,శివసాయి సంస్థ తమ లాభాల్లో భాగాన్ని కష్టాల్లో ఉన్నవారికి పంచడం గొప్ప విషయం అని అన్నారు.ఇటువంటి సహాయ కార్యక్రమాలు బాధిత కుటుంబాలకు కొంత ఊరటనిచ్చే ప్రయత్నమని పేర్కొన్నారు.సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు.శివసాయి సంస్థ చైర్మన్,డైరెక్టర్లు పెద్దపల్లి ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న తీరు ప్రశంసనీయం అని కమల్ అన్నారు.సంస్థ సేవలు వ్యాపార అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా ప్రతిబింబిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.మహిళల సాధికారతకు



ప్రాధాన్యత ఇస్తూ,పెద్దపల్లి బ్రాంచ్‌లో కూడా కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ సూచించారు.ప్రభుత్వం అందజేస్తున్న స్కూల్ యూనిఫాంల కుట్టు పనులను మహిళలకు అప్పగించేలా చైర్మన్,కమిషనర్‌లతో చర్చించి వారికి ఆర్థిక అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.శివసాయి సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడంలో సమాజం ముందుకు రావడం అవసరమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. దినదిన గండాలు!

**-గూడు దక్కినా.. తిప్పలు తప్పని వైనం!**

**-తాగునీరు లేదు.. మురుగునీరు పోదు.. ఇదేనా మా 'డిగ్నిటీ'?**

**-జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ సభ్యులు**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర) – ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'డబుల్ బెడ్ రూమ్' (2దీఎఖ) డిగ్నిటీ హౌసింగ్ కాలనీలు ప్రస్తుతం సమస్యల నిలయాలుగా మారుతున్నాయి. 'గూడు' అయితే దక్కింది కానీ, అక్కడ నివసించేందుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కరువవ్వడంతో లబ్ధిదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. పైన పైకప్పు లీకేజీలు.. కింద మురుగునీటి ప్రవాహాలు.. వెరసి పేదల బతుకులు దినదిన గండంగా మారాయి.

**జోనల్ కమిషనర్‌కు మొరపెట్టుకున్న బాధితులు**

తమ గోడును వెళ్లబోసుకునేందుకు '2బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ' ప్రతినిధులు సోమవారం జోనల్ కమిషనర్‌ను ఆశ్రయించారు. కాలనీలో పేరుకుపోయిన సమస్యలపై సుదీర్ఘమైన వినతి పత్రాన్ని సమర్పించి, తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



**కాలనీని వేధిస్తున్న ప్రధాన సమస్యలు:**

కురుస్తున్న పైకప్పులు: భవనాల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో స్వల్ప వర్షానికే పైకప్పులు లీక్ అవుతున్నాయి. ఇళ్లలోకి నీరు చేరుతుండటంతో గోడలు నానిపోయి ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాసులు భయాందోళన చెందుతున్నారు. దాహార్తి.. నీటి కష్టాలు: వేల కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. కొత్త బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి, నిరంతర నీటి సరఫరా అందించాలని బాధితులు కోరుతున్నారు. కంపుకొడుతున్న మురుగు: సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఞూ) నిర్వహణ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. మురుగునీరు రోడ్లపైనే నిలుస్తుండటంతో కాలనీ అంతా దుర్వాసన వెదజల్లుతోంది. ఇది అంటువ్యాధుల ప్రబలడానికి కారణమవుతోంది. భద్రత సున్నా: కాలనీ చుట్టూ బౌండరీ వాల్ (రక్షణ గోడ) లేకపోవడంతో అపరిచితుల రాక పెరిగింది. అటు పిల్లలకు ఆడుకోవడానికి పార్కు వంటి కనీస వసతులు కూడా లేవు.

**అధికారుల హామీ.. ఆచరణలోకి వచ్చేనా?**

బాధితుల వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధికారులు గతంలోనూ ఇలాంటి హామీలు ఇచ్చారని, ఈసారైనా పనులు క్షేత్రస్థాయిలో జరుగుతాయో లేదో వేచి చూడాలని వాసులు అంటున్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ముఖ్య సలహాదారులు షేక్ సాజిద్ చౌష్, ఎండీ అతిక్ రెహమాన్, ఛైర్మన్ సాధుల వేణు, వైస్ ఛైర్మన్ బ్రహ్మానాయుడు, జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సయ్యద్ షఫీ, ట్రెజరర్ ఖయ్యూం మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు. విజన్ ఆంధ్ర ప్రతినిధి వ్యాఖ్య: లక్షల రూపాయలు ఖర్చు చేసి కట్టిన ఈ భవనాలు చిన్న సమస్యల వల్ల నివాసయోగ్యం కాకుండా పోవడం విచారకరం. అధికారులు స్పందించి, 'డిగ్నిటీ' హౌసింగ్‌కు నిజమైన గౌరవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

# ఈకో టూరిజం తో మారనున్న అనంతగిరి రూపురేఖలు..

## - గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): ఈకో టూరిజంతో అనంతగిరి ప్రాంత రూపురేఖలే మారనున్నాయని, పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిపిస్తామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అనంతగిరి గుట్టలో ఈకో టూరిజం అభివృద్ధిలో భాగంగా అర్బన్ పార్క్, అనంతగిరి కొండల వీక్షణ గోపురం, పర్యావరణ పట్టణ ఉద్యాన వనం, అటవీ అతిథి గృహంలో డెక్కన్ వుడ్స్ అండ్ ట్రైల్స్ దీ బ్రీజ్ పనులను జరిపించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో సోమవారం అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ సి.సువర్ణ, చీఫ్ కన్సర్వేటర్లు ప్రియాంక వర్గీస్, సునీత భగవత్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ , మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య లతో కలిసి సభాపతి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. అనంతగిరి ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక కేంద్రంగా రూపొందితే వికారాబాద్ ప్రాంతం దశలవారీగా అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఈకో టూరిజం వల్ల పరిసర ప్రాంతాల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతగిరిగుట్టలో వివిధ ఔషధ గుణాలతో కూడిన చెట్లు ఉండడంతో అధిక మొత్తంలో పర్యాటకులు సందర్శిస్తున్నారని చెప్పారు. చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మూసీ నది జన్మస్థల ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలోఅటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మడావి వెంకటేష్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

బెల్లంపల్లి ఏప్రిల్ 20 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని తుంగగూడ గ్రామంలో లబ్ధిదారురాలు అడ్డకట్ల సరిత ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ మడావి వెంకటేష్, మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, తుంగగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. నూతన గృహంలోకి ప్రవేశించిన సరిత కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏనుగు జనార్దన్ రెడ్డి, రౌతు సత్తన్న, ముత్యాల రాజమౌళి, మైదా రమేష్, ముత్యాల నాగేష్, చుంచు జనార్ధన్, పొడటి ప్రశాంత్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



గాదిగూడ, ఏప్రిల్ 20(విజన్ ఆంధ్ర): మండలం రూపాపూర్ ఎస్ గూడ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగ్నాక్ తుకారాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పిల్లల తల్లితండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లితండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పాఠశాలపై సమాజంలో విశ్వాసం బలపడుతుందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని గ్రామ పెద్దలు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాలను ముందుకు నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయుడుకి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు తుకారాం మాట్లాడుతూ వార్షికోత్సవాల వంటి వేదికలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీసే అవకాశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహనీయుల జాతరకు బహుజన ఐక్యత అవసరం



చేవెళ్ల,ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): ఈ నెల 30న జరిగే మహనీయుల జాతరను కుల, మతాలకు అతీతంగా విజయవంతం చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ సోమవారం పిలుపునిచ్చారు. చేవెళ్ల పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో మహనీయుల జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ? బహుజనులు వేల సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష, దళితులపై అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినా దళిత బహుజనుల పరిస్థితుల్లో మార్పు రాలేదని, వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని విమర్శించారు. దళిత బహుజనుల రాజ్యాధికారానికి యువత ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీశైలం, రమేష్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ నేతలు బేగరి అరుణ్ కుమార్, మాల చందు, జాతర కమిటీ సభ్యులు మల్లేష్, రామస్వామి, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలి

## - జిల్లా కలెక్టర్ స్నేహ సబరీష్

## - పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

గూడూరు ఏప్రిల్ 20 (విజన్ ఆంధ్ర): విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యాసంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభంలో భాగంగా సోమవారం రోజు మండలంలోని మరిమిట్ట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం (బాలికలు) లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు,



ఈ వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు,

భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, విద్యతోపాటు క్రీడా మానసిక వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇప్పించాలని, సమ్మర్ క్యాంపు ల ద్వారా పిల్లలకు క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు, పిల్లల యొక్క విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా అత్యాధునిక వినూత్న రీతిలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సూచించారు,అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

## వేసవి కాలం దృష్టి తాగునీటి వసతి కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి

కోహెడ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 20: రైతులకు వడ్లు కొనుగోలు సెంటర్ వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం కోహెడ మండలం లోని బస్వాపూర్ గ్రామంలో గల ఐకేపి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి సందర్శించి వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో గన్ని బ్యాగ్ లు,తేమ శాతం కొలిచే యంత్రాలు,కంటాల,పాడి క్లీనర్లు,వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి,అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు.